


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 139 | సోమవారం 25 - 05 -2026 | పేజీలు : 12 | No: KNL/3-77(D)/2026-2028 | వెల-3


## ఈడెన్‌లో ఢిల్లీ బ్యాటర్ల జోరు..



## బెంగాల్‌లో ఫాల్తా రీపోలింగ్‌లో బీజేపీ ఘనవిజయం...

### టీఎంసీ అభ్యర్థికి డిపాజిట్ గల్లంతు

- లక్షకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందిన దేబాంగ్షు పండా
- చరిత్రలో తొలిసారి నాలుగో స్థానానికి పడిపోయిన తృణమూల్ కాంగ్రెస్
- డిపాజిట్లు కోల్పోయిన టీఎంసీ, కాంగ్రెస్ అభ్యర్థులు
- అక్రమాల ఆరోపణలతో ఫల్టాలో రీపోలింగ్ నిర్వహించిన ఈసీ

పశ్చిమ బెంగాల్‌లోని ఫాల్తా అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన రీపోలింగ్ ఓట్ల లెక్కింపులో బీజేపీ ఘన విజయం సాధించింది. ఆదివారం వెలువడిన ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి దేబాంగ్షు పండా ఏకంగా 1,09,021 ఓట్ల భారీ ఆధిక్యంతో



## ఎబోలాపై ఏపీ ప్రభుత్వం దృష్టి..

### విమానాశ్రయాల్లో ప్రత్యేక నిఘా

- ఆఫ్రికా దేశాల్లో వేగంగా పెరుగుతున్న ఎబోలా కేసులు
- అక్కడి నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే వైద్య పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించిన ప్రభుత్వం
- ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే రోడ్డు మార్గాలపై కూడా నిఘా



ఆఫ్రికా దేశాలలో ఎబోలా వైరస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ రంగంలోకి దిగింది. ముఖ్యంగా ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా, సూడాన్ వంటి దేశాల నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే ప్రయాణికులకు

## కర్ణాటకపై సీఎం విజయ్ చూపు..

### బెంగళూరు మున్సిపల్ ఎన్నికల్లో 'టీవీకే' పోటీకి సిద్ధం?

- త్వరలో బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు
- బెంగళూరులో నివసిస్తున్న లక్షలాది మంది తమిళులు
- కర్ణాటకలో జెండా పాతాలనుకుంటున్న విజయ్



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి అధికార పగ్గాలు చేపట్టిన నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఇప్పుడు పొరుగు రాష్ట్రాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన పార్టీ టీవీకే విస్తరణలో భాగంగా ఆయన కర్ణాటక రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా,

## ఇది జగన్ రెడ్డి వంకర బుద్ధికి నిదర్శనం



- విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ రద్దు కాలేదని ప్రభుత్వం స్పష్టీకరణ
- పశ్చిమాసియా యుద్ధం కారణంగా నెలరోజులు ఆలస్యం
- పాఠశాలలు తెరిచేనాటికి పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ
- యూనిఫాం, బూట్లు, బ్యాగ్‌ల సరఫరాకు కొంత సమయం
- వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్న మంత్రి నారా లోకేష్

## కర్ణాటకలో విషాదం...

### ఆల్చిప్పల కోసం నదిలో దిగి 8 మంది మృతి

- కర్ణాటక భట్కళ్‌లో నదిలో గల్లంతై 8 మంది మృతి
- ముత్యపు చిప్పల సేకరణకు వెళ్లగా పెరిగిన ప్రవాహంతో ప్రమాదం
- మృతుల్లో ఏడుగురు మహిళలు, ఒక పురుషుడు
- మరో ముగ్గురి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం సిద్ధరామయ్య



## ఉచిత విద్యుత్ రద్దుకే వ్యవసాయ మోటార్లకు మీటర్లు..

### కాంగ్రెస్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

- వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం కుట్రేనన్న కేటీఆర్
- ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేయడానికే ఈ నిర్ణయమని ఆరోపణ
- మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రీపెయిడ్ మీటర్లు పెడతారని వ్యాఖ్య
- గతంలో కేసీఆర్ ఒప్పుకోని పనిని కాంగ్రెస్ చేస్తోందని విమర్శ



## 'లేపాక్షి'కి సాంకేతిక హంగులు



- హస్త కళారూపాల అమ్మకాల పెంపే లక్ష్యం
- తరంగా ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ రూపకల్పన
- రాష్ట్ర స్థాయి నుంచే లేపాక్షి షో రూమ్ ల పర్యవేక్షణ
- ఏ రోజుకారోజు స్టాక్, అమ్మకాల వివరాల నమోదు
- స్టాక్ పై ఎప్పటికప్పుడు అలెర్ట్స్
- ఇంటికే హస్త కళారూపాలు అందించేలా కళాక్షి వాట్సాప్ లింక్ రూపకల్పన
- ఏఐ టూల్ తో లింక్ లో హస్త కళల సమాచారం
- వాట్సాప్ లోనే హస్త కళలకు ఆర్డర్లు... డోర్ డెలివరీ
- హస్త కళాకారులకు గౌరవ ప్రద జీవనమే లక్ష్యం : మంత్రి సవిత

## జగన్ మళ్లీ సీఎం అవుతారని చంద్రబాబుకు భయం పట్టుకుంది

- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్న అంబటి
- అందుకే చంద్రబాబు వైసీపీపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని విమర్శ
- చంద్రబాబు, లోకేష్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపణ



## సన్‌డే సలసల!

- సాధారణం కంటే 8 డిగ్రీలు ఎక్కువ
- రాజమండ్రిలో అత్యధికంగా 49 డిగ్రీలు
- 13 జిల్లాల్లో 45 డిగ్రీలకుపైగా నమోదు
- 174 మండలాల్లో 44 డిగ్రీలు దాటింది
- వడదెబ్బకు 8 మంది మృతి
- సాయంత్రం ఈదురుగాలులతో వర్షం
- మరో 3 రోజులు మంటలే: విపత్తు సంస్థ



భానుడి భగభగలు, తీవ్రమైన వడగాడ్పులతో కోస్తా నిప్పుల కొలిమిలా మారింది. ఆదివారం ఎండ మరింత తీవ్రరూపం దాల్చింది. చీకటి పడిన తర్వాత కూడా వడగాడ్పులతో వేడి వాతావరణం కొనసాగింది. దీంతో ప్రజలు

## జగన్ రక్తచరిత్ర అందరికీ తెలుసు..

- వైఎస్ కుటుంబ రక్త చరిత్ర తెలిసే.. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారన్న నారాయణ
- స్వచ్ఛ భారత్ నిధులను కూడా గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపణ
- ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడు కార్యక్రమం జరుగుతుందన్న మంత్రి



వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా మంత్రి పి. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రక్తచరిత్ర ఎవరిదో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ బాగా తెలుసని, జగన్ అండ్ కో ఎన్ని అసత్యాలు మాట్లాడినా జనం నమ్మే పరిస్థితిలో లేరని మండిపడ్డారు. వైఎస్ కుటుంబం, వైసీపీ రక్తచరిత్ర ప్రజలకు తెలుసు కాబట్టే... గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, వచ్చే ఎన్నికల్లో వారికి సున్నా (జీరో) సీట్లు రావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈరోజు నెల్లూరు జిల్లాలో నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ



**నంద్యాల బ్యూరో, మే 24(నంది పత్రిక):-** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో నేడు (సోమవారం)న జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలు, మండల కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమ సమయాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా సమర్పించడంతో పాటు, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా, దాఖలు చేసిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో అధికారులకు వినతులు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

# యర్రగుంట్లలో అంబరాన్ని తాకిన క్రీడా సంబరాలు.

### ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎదుర్ల నాగ సురేష్.



**శిరివెళ్ల (నంది పత్రిక) :-** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానంలో క్రీడా సంబరాలు అంబరాన్ని అంటాయి. పలు ప్రాంతాల నుండి క్రికెట్ జట్లు పెద్ద ఎత్తున తరలిరాగా టిడిపి యువనేత ఎదుర్ల నాగ సురేష్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం నాగ సురేష్ టాస్ వేసి ప్రీమియర్ లీగ్ షో మ్యాచ్ లను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యర్రగుంట్ల క్రీడా మైదానంలో ప్రీమియర్ లీగ్ పోటీలలో తలపడేందుకు వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలిరావడంతో మైదానంలో క్రీడా సంబరాలతో కోలాహలంగా మారింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తిని చాటి చెప్పాలని నాగ సురేష్ పిలుపునిచ్చారు. యర్రగుంట్ల ప్రీమియర్ లీగ్ పోటీలలో మొదటి విజేతగా నిలిచే జట్టుకు 30 వేల రూపాయలు, రెండవ స్థానంలో నిలిచే జట్టుకు 20వేల రూపాయలు, మూడవ స్థానంలో నిలిచే జట్టుకు 10వేల రూపాయలు నాలుగవ స్థానంలో నిలిచే జట్టుకు 5000 రూపాయలు ప్రై జ్ మనీ దక్కుతుందని ఎదుర్ల నాగ సురేష్ పేర్కొన్నారు. యర్రగుంట్ల యువత ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి క్రీడా సంబరాలకు ప్రేక్షకుల నుండి సైతం విశేష ఆదరణ లభించడం గమనార్హం.

# కృష్ణ నందిలో న్యాయమూర్తి తంగమని పూజలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 24:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కృష్ణ నంది ఆలయంలో నంద్యాల జిల్లా సెకండ్ క్లాస్ సివిల్ కోర్టు న్యాయమూర్తి తంగమణి ఆదివారం పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో పాల్గొన్న న్యాయమూర్తికి వెంగళరెడ్డి పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు వెంకటాపురం శ్రీనివాసులు, శివ నంది ఆలయ చైర్మన్ మద్దిగారి పుష్పరాజు, తోట శ్రీనివాసులు, మద్దిలేటి, మదన భూపాల్, హుస్సేనయ్య స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం న్యాయమూర్తి తంగమనికి శాలువాతో సన్మానించారు. అంతకుముందు కడమల కాల్వ గ్రామంలోని శివ నంది ఆలయంలో కూడా న్యాయమూర్తి తంగమణి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి.

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.




**తిరుపతి బ్యూరో చీఫ్ మే 24నంది పత్రిక** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా ఆదివారం ఉదయం వైకుంఠపురంలోని మార్కెట్ లో నిర్వహించిన పారిశుద్ధ్య పనుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని చెత్తరహితం గా మార్చేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. మే 22 నుంచి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రతి వారం ప్రత్యేక అంశాలపై దృష్టి సారిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. ముఖ్యంగా మార్కెట్లు, ప్రధాన రహదారులు, కాలువలు శుభ్రపరిచే పనులు, ప్రజా మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం మునిసిపల్ పార్క్ ను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని, విరిగిన ఆట పరికరాలకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జలధారకు జలహారతి నాగటూర్ కాలువకు పునర్జీవం



**జలధార పారితేనే రైతన్న ముఖంలో వెలుగు**
**జలధార చేరడంతో 350 ఎకరాల్లో పచ్చని ఆశలు**
**జలధారతో కళకళలాడనున్న నాగటూర్ పొలాలు**
**ఉపాధి హామీతో జలహారతిఙ రైతులకు సాగునీటి భరోసా**

**నంద్యాల బ్యూరో, 24 మే(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలోని నాగటూర్ గ్రామండ పేరు చిన్నదైనా, అక్కడి రైతుల కష్టం ఎంతో పెద్దది. మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి చెరువులు లేవుడ కుంటలు లేవుడ రైతులకు జీవనాధారం ఒక్కటే – నీలగండి నుండి కృష్ణా నది వరకు ప్రవహించే ప్రధాన కాలువ. కేసీ కెనాల్ నీళ్లు ఈ కాలువలో ప్రవహించి, అక్కడి నుండి పిల్లకాల్వల ద్వారా పొలాలకు చేరుతాయి. ఆ నీరే నాగటూర్ రైతుల పంటలకు ప్రాణాధారం. ఈ కాలువ కింద దాదాపు 150 మంది రైతులకు చెందిన 350 ఎకరాల సాగుభూమి ఉంది. వరి, మొక్కజొన్న, మినుములు, కందులు వంటి పంటలు ఇక్కడ ప్రధానంగా సాగవుతుంటాయి. అయితే గత కొన్ని నెలలుగా కాలువలో భారీగా పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహం తగ్గిపోయింది. పైభాగంలోనే నీరు నిలిచిపోవడంతో కింది భూములకు నీళ్లు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాగు విస్తీర్ణం తగ్గడమే కాకుండా దిగుబడులు కూడా గణనీయంగా పడిపోయాయి. ఈ సమస్యను గుర్తించిన గ్రామ ప్రజలు, రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన జిల్లా యంత్రాంగం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూడికతీత పనులకు ఆమోదం తెలిపింది. రూ.6.12 లక్షల వ్యయంతో పనులు మంజూరు చేసి ఆలస్యం చేయకుండా ప్రారంభించారు. గత రెండు వారాలుగా ప్రతిరోజూ సుమారు 120 మంది శ్రామికులు కాలువలో పూడికతీత పనులు చేస్తున్నారు. శ్రమజీవుల చెమటతో కాలువ మళ్లీ పునర్జీవం పొందుతోంది. ఎన్నాళ్లుగానో పూడికతో మూసుకుపోయిన మార్గం ఇప్పుడు మళ్లీ నీటి ప్రవాహానికి సిద్ధమవుతోంది. కాలువలో పూడిక తొలగించడంతో నీరు ఇప్పుడు సాఫీగా కింది భూముల వరకు చేరుతోంది. దీంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. రానున్న పంటకాలంలో సాగుభూమి పెరగడంతో పాటు దిగుబడులు కూడా మెరుగుపడతాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రైతులకు నీటి సమస్య పరిష్కారం కాగా, మరోవైపు గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కలగడం ఈ పనుల ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ, జలధార – జల హారతి కార్యక్రమం కింద "గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఉపాధి హామీ పథకాన్ని కేవలం కూలి పనులకే పరిమితం చేయకుండా, గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే పనులకు ప్రాధాన్యత ఇస్తున్నాం. నాగటూర్ కాలువ పూడికతీత ద్వారా రైతులకు సాగునీరు అందడమే కాకుండా భూసార పరిరక్షణ, దిగుబడి పెరుగుదల, గ్రామీణ ఉపాధి – అల్ ఇన్ వన్ విధంగా ప్రయోజనం కలుగుతోంది. రైతు బాగుంటే గ్రామం బాగుంటుందిఙ గ్రామం బాగుంటే జిల్లా అభివృద్ధి చెందుతుంది," అని తెలిపారు. గ్రామస్థులు కూడా జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలుపుతూ, "ఎన్నో సంవత్సరాల తరువాత మా కాలువకు మళ్లీ జీవం వచ్చింది. ఇప్పుడు మా పొలాలకు నీళ్లు వస్తున్నాయి. ఈసారి పంట బాగుంటుందనే నమ్మకం కలిగింది," అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పనులు గ్రామీణ జీవితాల్లో ఎలా మార్పు తీసుకురాగలవో నాగటూర్ గ్రామం నేడు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది.



# ప్రొద్దుటూరు లో 1 వ ఓపెన్ జాతీయ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు.




**బేతంచెర్ల మే 24 ( నందిపత్రిక ).** మే నెల 22 నుండి 24 వరకు ప్రోధుటూర్ టౌన్ లో 1వ ఓపెన్ జాతీయ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటిలు జరిగాయి.ఈ పోటీలకు వెంకట్ తైక్వాండో అకాడమీ చిన్నారులు ప్రతిభ చూపించారు.సుమారు ఈ పోటిలకు 950 క్రిడా కారులు పాల్గొన్నారు .ఈ పోటిలలో వెంకట్ టైక్వాండో అకాడమీ క్రిడాకారులు (ఎస్.జై ప్రతీక్ - 20 కేజీల లోపు విభాగం లో బంగారు పతకం ), (బి. ఉత్తేజ్ కుమార్ 25కేజీ లు - రజత పతకం (బి.రిత్విక్ సాయి -27కేజీలు రజత పతకం ),(సి.వెంకట కుశాల్ -25 కేజీలు విభాగం లో) కాంస్య పతకం ),(ఎన్.మోహిత్ ధర్మ -21కేజీలు విభాగం లో కాంస్య పతకం),(వి.ప్రశాంతి వల్లి -20 కేజీ విభాగం లో రజత పతకం )క్యాడెట్ విభాగం లో (ఎస్.దినేష్ -41 కేజీల విభాగం లో కాంస్య పతకం) పథకాలను సాధిశీచారని మాస్టర్ (బి. వెంకటేశ్వర్లు) కోచ్ (ఎన్.నాగన్న )ఆదివారం తెలిపారు.

# తుడిచెర్ల లో కార్డెన్ సర్చ్ చేసిన పోలీసులు.. ఎస్సై కే.మల్లికార్జున

### బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న బాపనపల్లె వెంకటేశ్వర్లు వద్ద 25, మద్యం బాటిళ్లు స్వాధీనం....

### రికార్డులు సరిగా లేని 15 వాహనాల యజమానులకు ఫైన్..... ఎస్సై కె. మల్లికార్జున.



**జూపాడు బంగ్లా, మే :24 :(నంది పత్రిక):** జూపాడు బంగ్లా మండలంలోని తుడిచర్ల గ్రామంలో ఆదివారం కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ. కే. మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని తుడిచెర్ల గ్రామంలో కార్డెన్ సెర్చ్ లో రికార్డులు లేని 15 వాహనాలకు లైసెన్సులు లేని వారికి ఫైన్లు వేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న బాపనపల్లి వెంకటేశ్వర్లు తండ్రి బాపనపల్లె గోవిందు అనే వ్యక్తి వద్ద నుండి 25 క్వార్టర్ బాటిల్లు మరియు సూపర్ ఫైవ్ విస్కీ 108 ఎంఎల్ బాటలను స్వాధీనం చేసుకుని బాపనపల్లె వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఫోక్స్ చట్టం గురించి వివరించడం చిన్నపిల్లలు మహిళలపై అఘాయిత్యాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్, మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వాడకంపై అవగాహన కల్పించారు. ప్రజాశాంతి పద్ధతులకు భంగం కలిగించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ. సంజీవుడు పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# హిందూ మహాసముద్రంలో భారీ 'గ్రావిటీ హోల్'.. వీడిన మిస్టరీ!



హిందూ మహాసముద్రంలో, ముఖ్యంగా భారతదేశానికి నైరుతి దిశలో, ఓ భారీ 'గ్రావిటీ హోల్' ఉన్న విషయం చాలాకాలంగా శాస్త్రవేత్తలకు తెలుసు. ఇది నిజమైన గొయ్యి కాదు, గురుత్వాకర్షణ శక్తి చాలా బలహీనంగా ఉన్న ప్రాంతం. ఈ భౌగోళిక అద్భుతం వెనుక ఉన్న రహస్యాన్ని ఛేదించేందుకు జరిపిన పరిశోధనల్లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. భూమి అంతర్భాగంలోని సంక్లిష్ట ప్రక్రియలే దీనికి కారణమని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.దాదాపు 30 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతంలో, భూ గురుత్వాకర్షణ శక్తి సాధారణం కంటే చాలా తక్కువగా ఉంటుంది. దీని ఫలితంగా, ప్రపంచ సగటుతో పోలిస్తే ఇక్కడ సముద్ర మట్టం సుమారు 106 మీటర్ల వరకు లోతుగా ఉంటుంది. భూమి అంతర్భాగంలోని మాంటిల్ పొరల నుంచి పైకి వస్తున్న అత్యంత వేడి, తక్కువ సాంద్రత కలిగిన శిలాద్రవమే (ప్లూమ్స్) ఈ గురుత్వాకర్షణ వ్యత్యాసానికి కారణమని తాజా కంప్యూటర్ నమూనాలు తేల్చాయి.కోట్ల సంవత్సరాల క్రితం, భారత ఫలకం ఉత్తరం వైపు కదులుతున్నప్పుడు పురాతన 'టెథిస్' మహాసముద్రం మూసుకుపోయింది. ఈ క్రమంలో సముద్రపు ఫలకాలు భూమి లోపలికి చొచ్చుకుపోయి మాంటిల్ పొరలను తాకాయి. ఈ ఒత్తిడికి ఆఫ్రికా కింద ఉన్న భారీ ఉష్ణ ప్రాంతం (ఆఫ్రికన్ సూపర్ ప్లూమ్) నుంచి వేడి పదార్థాలు పైకి నెట్టబడి, భారత మహాసముద్రం కిందకు చేరాయి. ఈ తక్కువ సాంద్రత కలిగిన పదార్థాల వల్ల ఆ ప్రాంతంలో ద్రవ్యరాశి తగ్గి, గురుత్వాకర్షణ బలహీనపడింది. ఈ 'గ్రావిటీ హోల్' ఉనికిని తొలిసారిగా 1940లలో నౌకల ద్వారా గుర్తించగా, తర్వాత ఉపగ్రహాల ద్వారా నిర్ధారించారు. దీనివల్ల మానవులకు గానీ, నౌకాయానానికి గానీ ఎలాంటి ప్రమాదం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే, భూమి అంతర్భాగ నిర్మాణం, టెక్టోనిక్ ప్లేట్ల కదలికలను అర్థం చేసుకోవడానికి, అలాగే ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థల కచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి ఈ పరిశోధనలు ఎంతగానో ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 24నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 25 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు

# పైసలిస్తే రైట్.. రైట్..!





**అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా బస్సుల ఫిట్నెస్ పరీక్ష కేంద్రం**
**రూ.7 వేల చొప్పున వసూలు**
**స్కూల్ బస్సులకు ఇష్టారాజ్యంగా ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీ**
**43 పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా కేవలం 8 తోనే సరి**
**విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల ఆందోళన**

**నంద్యాల బ్యూరో, మే 24(నంది పత్రిక):-** విద్యాసంస్థల బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీలో అక్రమాలకు తెర తీశా రనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్కూల్, కళాశాలల బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ గతంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నడిచేది. ఫిట్నెస్ లేకపోతే ధ్రువీకరణ పత్రం జారీని తిరస్కరించేవారు. ఏడాది క్రితం నుంచి ఈ పనిని ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించారు. యువగళం పాద యాత్రలో లోకేష్ పాల్గొన్న వారికి కట్టబెట్టారు. అందులో భాగంగానే ఏడాది క్రితం చాబోలు వద్ద ఏటీఎస్ (ఆటోమేటెడ్ వెహికల్ ఫిట్నెస్ టెస్టింగ్ స్టేషన్) వెలిసింది. అప్పటి నుంచి అందులోనే వాహనాల ఫిట్నెస్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఏటీఎస్ కేంద్రంలో ఫిటెనెస్ టెస్ట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆది కలెక్షన్ కేంద్రంగా మారిందన్న విమర్శలు వస్తున్నాయి. ఏదైనా విద్యాసంస్థకు చెందిన బస్సు ఫిట్ నెస్ సర్టిఫికెట్ పొందాలంటే బస్సును ఏటీఎస్, రవాణా శాఖ కార్యాలయం వద్దకు తీసుకెళ్లాలి. అక్కడ 43 రకాల పరీక్షలు నిర్వ హించిన అనంతరం ధ్రువీకరణ పత్రం జారీ చేయాలి. కానీ ఇక్కడ అలాంటివేమీ అమలు కావడం లేదన్న ఆరోపణలున్నాయి..

**ఇవి ఏవీ?** ప్రతి బస్సులో వెహికల్ లోకేషన్ ట్రాకింగ్ డివైస్ ఉండాలి. 1989 మోటార్ వెహికల్ చట్టం ప్రకారం పానిక్ బట్టన్, ఫైర్ డిటెక్షన్ అలారం సిస్టం తప్పనిసరి. 2023 మోటార్ వెహికల్ చట్టం ప్రకారం స్కూలు బస్సు మొత్తం తడిసే విధంగా పైపులైను స్పిన్నర్లు ఉండాలి. ఇవేమీ లేకపోయినా ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చేస్తుండటంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**8 టెస్ట్ ల కే పరిమితం** జిల్లా వ్యాప్తంగా సుమారు 1,409 స్కూల్ బస్సులు ఉన్నాయి. వాటిలో ఇప్పటికే 1,278లకు పైగా బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చేశారు. ఏటీఎస్‌సెంటర్లో బస్సు ఫిట్నెస్ తెలుసుకొనేందుకు 43 పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా.. 8 మాత్రమే నిర్వహిస్తున్నట్లు సమాచారం. ముదుపులు పుచ్చుకుని మిగిలిన వాటిని చేసినట్లు చూపుతున్నరన్న ఆరోపణలున్నాయి. 15 సంవత్సరాల లోపు కాలపరిమితి పూర్తయిన బస్సులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. కాలపరిమితి ఉన్న బస్సుల నెంబర్లను కాలం చెల్లిన బస్సులకు పెట్టి ఒకే నంబర్ తో రెండేసి బస్సులు నడుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ స్కూల్ యాజమా న్యాలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే కొనసాగితే ఆర్టీఓ అవక తవకలపై గతంలో జిల్లా కేంద్రం లో జరిగిన అవినీతి కూడా పునరావృతం అవుతుందేమో అన్న ఆందోళన నెలకొంది.

**స్కూల్ వద్దకే అధికారులు..?** జిల్లాలో స్కూల్, కాలేజీ బస్సులపై రవాణా శాఖ ఈ నెల ఒకటో తేదీ నుంచి తనిఖీలు నిర్వహిస్తోంది. ప్రత్యేక తనిఖీలు కాసుల వర్షం కురిపిస్తోందన్న వాదన వినిపిస్తోంది. అత్యధికంగా బస్సులు కలిగిన కొన్ని స్కూల్స్ వద్దకే వెళ్లి అక్కడే తనిఖీలు చేపడుతున్నట్లు సమాచారం. నిబంధనలను సడలించి ఒక్కొక్క బస్సు నుంచి రూ.7,500 నుం చి రూ.8 వేల వరకు వసూళ్లకు



పాల్పడుతున్నట్లు తెలిసింది.

**నిబంధనలు ఇలా..** ఏపీ ఎంవీరూల్ (158)(జీ) ప్రకారం విద్యా సంస్థల యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి. సంబంధిత వెబ్సైట్లో స్కూల్ అడ్రస్, సెల్ నంబర్, బస్సు నంబర్, డ్రైవర్ వివరాలు, డ్రైవింగ్ లైసెన్సు, బ్యాడ్జి, బీమా, ట్యాక్స్‌తో పాటు వాహన వివరాలు పూర్తిగా పొందుపరచాలి. బస్సులో ఉండే అటెండర్ పేరు, వయసు, ప్రయాణించే పిల్లల సంఖ్య ఉండాలి. డ్రైవర్, అటెండర్ వయసు 18 ఏళ్లకు తక్కువ ఉండకూడదు.

**స్కూల్ బస్సులు ఉండాలిలా..** ‘ బస్సు మెట్లు (ఫుట్బోర్డ్) భూమి నుంచి 325 మిల్లీమీటర్లకు మించి ఉండకూడదు. పిల్లలు ఎక్కే, దిగే సమయంలో ప్రమాదాల బారిన పడకుండా రెయిలింగ్ ఉండాలి.‘ బస్సులో పిల్లల కదలికలు తెలుసుకునేందుకు డ్రైవర్ వద్ద అద్దం, అగ్నిమాపక సిలిండర్, తలుపులకు సురక్షిత లాకింగ్ సిస్టం, సిగ్నల్ లైట్లు పనిచేస్తూ ఉండాలి.‘ అత్యవసర సమయంలో పగులగొట్టేందుకు సుత్తి ఉండాలి. సైడ్ విండోలకు మధ్యలో 31 అంగుళాలకు మించకుండా అడ్డంగా మూడు లోహపు కడ్డీలు ఏర్పాటు చేయాలి. సీటింగ్ కెపాసిటీకి మించి విద్యార్థులను ఎక్కించకూడదు ‘ డ్రైవరుకు ప్రతి మూడు నెలలకు బస్సు యాజమాన్యం బీపీ, గుండె, మధుమేహం, కంటి పరీక్షలు చేయించాలి. కానీ ఇందులో సగం నిబంధనలు కూడా పాటించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది.

## ఈర్నపాడు, కడమల కాల్వ గ్రామాలలో లెక్చరర్ల పర్యటన



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 24:** చేసే పనిలో ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిస్వార్థంతో నిజాయితీగా, నిబద్ధతతో వ్యవహరించడమే చిత్తశుద్ధి. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా వృత్తిపట్ల బాధ్యతతో అంకితభావంతో నిర్వర్తిస్తున్న బండి ఆత్మకూరు కళాశాల లెక్చరర్లను అభినందించి తీరాల్సిందే! మరి కొద్ది రోజుల్లో కళాశాల తెరుస్తారు. వచ్చేవారు వస్తారు, పోయేవారు పోతారు, అయినా ఇవన్నీ మాకెందుకులే అని అనుకునేవారు ప్రస్తుత సమాజంలో లేకపోలేరు . అయితే ఎందుకు భిన్నంగా బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా పెట్టుకుని గ్రామాలలో పర్యటిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించే, ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమైన తరుణంలో బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన లెక్చరర్లు జీవీ రఘునాథరెడ్డి శివరామకృష్ణ చారి కిరణ్ కుమార్ తదితరులు ఓవైపు ఎగ్జామ్ సెంటర్లలో చీఫ్ సూపరింటెడెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లలో పనిచేస్తూ మరోవైపు గ్రామాలలో పర్యటిస్తూ, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని లక్ష్యంగా పెట్టుకుని గ్రామాలలో పర్యటిస్తున్నారు. ఆదివారం నాడు సెలవు రోజు అయినప్పటికీ విశ్రాంతి తీసుకుందామన్న ఆలోచనను పక్కనపెట్టి, ఈర్నపాడు, కడమల కాల్వ గ్రామాలలో లెక్చరర్ల బృందం పర్యటించింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా సొంత వాహనాలలో గ్రామాలలో ప్రచారం చేశారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు చేరడం వల్ల, వారికి వనగూరే సౌకర్యాలు, వసతులను గురించి చెప్పే ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వ కళాశాలలో చేరడం వల్ల విద్యార్థులకు ఉత్తమమైన బోధన లభిస్తుందని, స్కాలర్షిప్పులు అందుతాయని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలలో చేరితే విద్యార్థుల భవిష్యత్తుకు డోకా ఉండదని నచ్చచెప్పుతున్నారు. ప్రైవేట్ కళాశాలలో చేరడం వల్ల, అడ్మిషన్ ఫీజులు, హాస్టల్ ఫీజులు, తదితర వాటితో తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మీ పిల్లలను బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని, లెక్చరర్లు జీవీ రఘునాథ్ రెడ్డి, ప్రసాద్, శివరామకృష్ణా చారి, కిరణ్ కుమార్, బాబా ఫక్రుద్దీన్ లు విజ్ఞప్తి చేశారు.




# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి!



**--- సీఎం చంద్రబాబు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి**
**--డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న**

**మంత్రాలయంమే 24,-** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్ లు కోరారు. ఆదివారం వారు మంత్రాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ షెడ్యూల్ కులాలకు చెందిన వారు మతం మారినంత మాత్రాన వారి సామాజిక పరిస్థితులు హోదా ఎక్కడ మారదని స్పష్టం చేశారు. ఎస్సీలు మతం మారితే రిజర్వేషన్లు పొందలేరని,ఎస్సీ హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కుల వ్యవస్థ ఉన్నంతకాలం సామాజిక గుర్తింపులో అంతరాలు ఆర్థిక అసమానతలు, కుల వివక్షత కొనసాగుతూనే ఉంటాయన్నారు. కులం,కుల వివక్ష ఉన్నంతకాలం ఎస్సీ, ఎస్టీ ఇతరులకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ఏదైనా మతాన్ని, దైవాన్ని పూజించుకునే హక్కు, ప్రచారం చేసుకునే హక్కు కల్పించిందని గుర్తు చేశారు. అగ్రకులాలు, ఎస్టీలు మతం మార్చుకుంటే వారి కులం అలాగే పరిగణించబడుతుందని మాల మాదిగలు క్రైస్తవ మతం మార్చుకుంటే బి.సి. (సి)లుగా పరిగణించడం ఎంతవరకు సమంజసం అన్నారు. 5 శాతం ఉన్న అగ్రవర్ణాలకు ఈ బీసీ కోటా కింద రిజర్వేషన్లు పొందుతుంటే, ఎస్సీలను ఎస్సీ హోదా లేకుండా ఉండాలని కోరడం ఇంతకంటే దారుణం మరొకటి లేదన్నారు. ఎస్సీలకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను రద్దు చేయాలని లేకుంటే సవరణ చేయాలని డిమాండ్ చేశారు. 1956 లో సిక్కు మతంలో ఉన్న దళితులను,1990 లో బౌద్ధమతంలో ఉన్న దళితులను ఎస్సీలుగా కొనసాగించినప్పుడు క్రైస్తవ ఇస్లాం మతాలలో ఉన్న దళితులు ఏ పాపం చేశారని ఆవేదన చెందారు. సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించి రాజ్యాంగ బెంచ్ కు పంపాలని కోరారు. పాస్టర్ చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు

దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కొనసాగించాలని అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్ మాదిగ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాయకులు సప్పోగు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నగరపాలక సంస్థ చల్లా ఓబులేసు**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## టీడీపీ నేత లక్ష్మన్న కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య



**మంత్రాలయం , మే 24, ;-** మంత్రాలయం మండల పరిధిలోని మాలపల్లి గ్రామ టీడీపీ నాయకులు , కల్లుదేవకుంట సహకార సంఘం డైరెక్టర్ ఆర్ .లక్ష్మన్న తల్లి గత వారం రోజులు కింద అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం ఆయన కుంటుబానికి టీడీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉల్లిగయ్య గ్రామ వెళ్ళి పరామర్శించి , ధైర్యంగా ఉండాలని , అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన తో పాటు మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య , తిమ్మేష్ , సిట్ట నరసన్న , హనుమేష్ , లక్ష్మికాంత్ , తదితరులు ఉన్నారు.

## సబ్సిడీపై జీలుగల విత్తనాల పంపిణీ



**వెలుగోడు, మే 24 (నంది పత్రిక):**వెలుగోడు మండల రైతులకు పచ్చిరొట్ట కోసం జీలుగల విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు.మండల రైతులు తమ ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్‌తో సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసుల ప్రత్యేక తనిఖీలు



**వెలుగోడు, మే 24 (నంది పత్రిక):** నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఆదేశాల మేరకు ఆదివారం వేకువజామున ప్రత్యేక ‘కార్డెన్ అండ్ సెర్చ్‘ ఆపరేషన్ నిర్వహించారు. వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామంలో ఇంటింటి తనిఖీలు చేపట్టి అను మానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు, వాహనా లను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నాటు సారాయి, అక్రమ మద్యం పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే డయల్ 112, 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు ^నతో పాటు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# విపత్కర వేళ యువత సేవాభావంతో ముందుండాలి





## నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు

## గాలివానతో రోడ్లపై విరిగిన చెట్లను స్వయంగా సిబ్బంది తో కలిసి తొలగింపు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ప్రకృతి వైపరీత్యాలు, విపత్కర అత్యవసర పరిస్థితుల సమయాల్లో సహాయక, పునరుద్ధరణ చర్యల్లో ఎప్పుడూ యువత సేవాభావంతో ముందుండాలని కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి నగరంలో కురిసిన వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో పలుచోట్ల చెట్లు విరిగి రహదారులపై పడిపోయినా ప్రదేశాలను ఆదివారం కమిషనర్ చల్లా ఓబులేసు పరిశీలించారు. వెంకటరమణ కాలనీతో పాటు పలు కాలనీల్లో స్వయంగా విరిగిన చెట్ల కొమ్మలను తొలగించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా బళ్ళారి చౌరస్తా, కృష్ణనగర్, సి.క్యాంపు, బి క్యాంపు ప్రభుత్వ సముదాయాల ప్రాంతం, జోహరాపురం తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. వెంటనే గ్యాంగ్‌వర్క్ ఏర్పాటు చేసి, పూడికతీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విరిగిన చెట్ల తొలగింపు బాధ్యత ప్రధానంగా విద్యుత్ శాఖకు చెందినదైనా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది కూడా సమన్వయంతో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పారిశుద్ధ్య, హార్టికల్చర్, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలతో పాటు ఇతర శాఖలతో కలిసి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. శనివారం నుండే అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యువత సేవాభావంతో ముందుకు వచ్చి సామాజిక బాధ్యతగా పునరుద్ధరణ చర్యల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సిబ్బంది వచ్చేంత వరకు ఎదురుచూడకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, రవి, రమేష్, హుస్సేన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు

### ప్రమాదాలు జరిగితే కేసులు సైతం నమోదు

### సుందరీకరణ పాడు చేస్తే భారీ జరిమానా

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరిక



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** నగరంలోని కూడళ్లు, ప్రధాన రహదారులు, భవనాలపై అనుమతి లేకుండా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మున్సిపల్ చట్టం ప్రకారం ఎక్కడపడితే అక్కడ ఫ్లెక్సీలు, పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అనధికారంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల ప్రమాదాలు సంభవించినట్లయితే సంబంధిత నిర్వాహకులపై కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విపరీతమైన గాలులు వీచిన సమయంలో ఫ్లెక్సీలు వాహనాలపై పడే అవకాశం ఉండటంతో పాటు, వాటిని చూస్తూ వాహనదారులు ముందున్న పరిస్థితులను గమనించక ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా నగర సుందరీకరణ కోసం నగరపాలక సంస్థ లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతోందని, కూడళ్లు, డివైడర్లు, గోడలపై పోస్టర్లు అతికించడం, ఫ్లెక్సీలు కట్టడం ద్వారా నగర అందాన్ని పాడు చేస్తే భారీ జరిమానాలు విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. కావున ప్రజలు, రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రైవేటు సంస్థలు మున్సిపల్ నిబంధనలు పాటించి నగర పరిశుభ్రత, సుందరీకరణ పరిరక్షణకు సహకరించాలని కమిషనర్ కోరారు.

# ఆటో డ్రైవర్ రామకృష్ణ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయంఅందించాలి-సిపిఎం





**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూల్ నగరంలో శనివారం కురిసిన వాన గాలి బీభత్సానికి పందిపాడు చెందిన ఆటో డ్రైవర్ రామకృష్ణ ప్రయాణికులను దింపడానికి బి.ర్ .రెడ్డి. వెనకాల రమణా రెడ్డి కాలనీకి వెళ్లేసరికి హఠాత్తుగా కురిసిన వాన గాలి భీభత్సానికి సమీపంలోని విద్యుత్ స్తంభం విరిగి ఆటోపై పడడం వల్ల ఆటో డ్రైవర్ అయిన రామకృష్ణ అక్కడికక్కడే మరణించారు ప్రకృతి బీభత్సం వల్ల మరణించిన రామకృష్ణ కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు సిఐటియు న్యూ సిటీ అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్ష కార్యదర్శులు వై.నాగేష్ ఆర్. నరసింహులు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్. వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఉన్న భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి సిఐటియు అండగా ఉంటుందని కుటుంబాన్ని ఓదారుస్తూ వారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు అందులో మరణించిన కుటుంబాలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని వారన్నారు ప్రకృతి విపత్తు వల్ల చాలా మంది ఆటో డ్రైవర్లు ఆటోలు డామేజ్ అయి కొందరు మరణించిన ప్రభుత్వం పట్టీ పట్టనట్లు ఉంటుందని వారికి

ఎలాంటి ఆర్థిక సాయం ప్రభుత్వం నుండి అందడం లేదని దీనివల్ల ఆటో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని వారు అన్నారు ప్రకృతివిపత్తు వల్ల మరణించిన రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని వారన్నారు

ఆటో పూర్తిగా డామేజ్ అయిందని ప్రభుత్వం తక్షణమే మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఆటో కొనుగోలుకు బ్యాంకు ద్వారా రుణం ఇప్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని

ఆదుకునేలా చూడాలని వారుకోరారునివాళులర్పించిన వారిలో పందిపాడు ఆటో డ్రైవర్స్ రాజు శ్రీను జమ్మన్న శంకర్ మరియు ఆటో డ్రైవర్లు ఉన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఈ నెల 25వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటల నుండి కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు**అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# క్రీడలకు ప్రోత్సాహాన్ని అందిస్తాం





## మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** క్రీడలను ప్రోత్సహించడమే కాకుండా క్రీడాకారులకు అండగా నిలుస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ అన్నారు. కర్నూలు డిస్టిక్ ఆక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డి ఎస్ ఏ స్విమ్మింగ్ పూల్ లో ఆదివారం 12వ సీనియర్ ఇంటర్ డిస్టిక్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ పోటీలు జరిగాయి. పోటీలను ప్రారంభించిన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. క్రమశిక్షణ ఉంటుందన్నారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని సూచించారు. తాను మొదటి నుంచి క్రీడాకారులను ప్రోత్సహిస్తూనే ఉన్నానన్నారు. తన కుమారుడు మంత్రి టీజీ భరత్ కూడా క్రీడాకారుడేనని గుర్తు చేశారు. తల మాదిరే తన కుమారుడు కూడా క్రీడలను ప్రోత్సహిస్తున్నాడని పేర్కొన్నారు. కర్నూలు స్విమ్మింగ్ పూల్ కు తమకు ఎంతో అనుబంధం ఉందన్నారు. పూల్ క్లీనింగ్ కు సంబంధించి గత 50 సంవత్సరాల నుంచి కెమికల్ అందజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత సహాయ సహకారాలను అందిస్తామన్నారు. స్విమ్మింగ్ పూల్ కు సంబంధించి స్విమ్మర్లకు ఎలాంటి సహాయ సహకారమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. కిడ్స్ వరల్డ్ పార్కులో చిన్న పిల్లలు ఈత నేర్చుకునేందుకు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిఎస్డివో భూపతిరావుకు సూచించారు. కర్నూలు డిస్టిక్ ఆక్వాటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీజీ తో పాటు ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, కార్యదర్శి మోహన్, కోశాధికారి రమేష్, డి ఎస్ డి ఓ భూపతిరావు, స్విమ్మింగ్ కోచ్ నటరాజ్, కేడీఏఏ జిల్లా అధ్యక్షులు నరసింహ ఆచారి ఉపాధ్యక్షులు రమేష్, సర్వేశ్ గౌడ్, కోశాధికారి దస్తగిరి, చార్టెడ్ అకౌంటెంట్ బుచ్చన్న , ఎంఎల్ శ్రీనివాస్ రెడ్డి మెడల్స్ సర్టిఫికెట్స్ ను ప్రదానం చేశారు. ఓవరాల్ విన్నర్స్ ఛాంపియన్షిప్ ఎన్టీఆర్ డిస్టిక్, రంగస్ ఛాంపియన్షిప్ విశాఖపట్నం జిల్లాలో కైవసం చేసుకున్నాయి. కర్నూలు జిల్లా క్రీడాకారులు సామియా తస్లీమ్ 50 మీటర్స్ ఫ్రీ స్టైల్ విభాగంలో గోల్డ్, 50,100, 200 మీటర్స్ బటర్ఫ్లై విభాగంలో బ్రాంజ్ మెడల్స్, సిరి చేతన రాజ్ 1500 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి పతకాలు అందుకున్నారు. కార్యక్రమంలో కేడిఏఏ జాయింట్ సెక్రటరీలు రామకృష్ణ, శివరాజ్ సభ్యులు సందడి సుధాకర్, శివ, మధు, రవి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం ఎంతమంది పిల్లలనైనా కణాలని మీరెలానిర్ణయిస్తారు

### ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పి శ్రావణి రెడ్డి

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళలకు మీరు ఎంతమంది నైనా కనండి అని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొరడాన్ని ఆమె తప్పు పట్టారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో నగర కార్యదర్శి వి భారతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి శ్రావణి ఎస్ గిడ్డమ్మ హాజరు అయినారు వారు మాట్లాడుతూ మహిళలు కేవలం పిల్లలు కనే యంత్రంగానో లేదా ఎన్నికల సమయంలోఓటు బ్యాంకు గాను మహిళలను చూస్తున్నారు మహిళలకు వాళ్ల వ్యక్తిగత స్వాతంత్ర లేకుండా మహిళలుకేవలం పిల్లల కోసమేనా వారి ఉద్యోగాలు కలల మాటేమిటి పనితో పాటు వారి ఆశయాలను ఎలా బ్యాలెన్స్ చేయగలరు మరి నీకెందుకు వర్తించదు సీఎం మీకు ఒక కొడుకు నీ కొడుకు ఒక కొడుకు మీరు కూడా కనాలి కదా ఆదర్శానికి నిలబడాలనుకున్నప్పుడు మీరు కూడా ఒక్కొక్కరు నలుగురు పిల్లలను కణాలి కదా మరి నీకెందుకు వర్తించదు నీతులు చెప్పేటప్పుడు మనమేందో చూసుకోవాలి ఇప్పటికే మహిళలకు అనేక వాగ్దానాలు చేసి విస్మరించిన మిరు పిల్లల్ని ఎక్కువమందిని కణాలని పిలుపునివ్వడం చాలా సిగ్గుచేటు పిల్లల్ని ఎక్కువమంది కనడం ద్వారా వారి కుటుంబం ఆర్థిక స్థితిగతులు తారుమారు చేసి వారి కుటుంబాలు చిన్నాభిన్నమైనప్పుడు ఎవరు వారిని కాపాడేది ఇలాంటి నితిమాలిన మాటలు మాట్లాడేటప్పుడు మనం ఏందో ఒకసారి చూసుకోవాలి మోడీ మెప్పుకోసం మోడీ బిల్లు రాసి కావడానికి పనికిమాలిన మాటలు సూచనలు చేయడం చాలా దుర్మార్గం ఇప్పటికే పెరిగిపోతున్న గ్యాస్ రేట్లకు నిత్యవసర వస్తువుల రేట్లు అరికట్టలేని నీవు ఈ రాష్ట్రానికి నీ పరిపాలన సక్రమంగా లేదు కనుక నీవు కూడా పరిపాలన నుండి దిగిపోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యగా డిమాండ్ చేస్తున్నాం ఆర్టీసీ బస్సు లో మహిళలకు ఫ్రీ అని చెప్పి బస్సు సర్వీసులను తగ్గిస్తావు ఇప్పుడేమో ఆర్టీసీ ప్రయాణం రాష్ట్ర ప్రభుత్వానికి భారమైందని ఆర్టీసీని ప్రైవేటీకరణ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటున్నది ప్రైవేటీకరణ చేయడం ద్వారా మరొకసారి మహిళలను మోసం చేయడమే అని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాలి డీ లిమిటేషన్ అడ్డుపెట్టి మహిళలకు దక్కాల్సినటువంటి 33 %రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటున్నది మీ కూటమి ప్రభుత్వం కాదా మహిళల పట్ల మీకు ఏమాత్రం సిద్ధ శుద్ధి ఉంటే డీలిమిటేషన్ తో సంబంధం లేకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును తక్షణమే ఆమోదింపజేసి మహిళల న్యాయం చేయాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకులు ఆశా బేగం సోఫియా రజియా తదితరులు పాల్గొన్నారు.



నంది పత్రిక

సోమవారం 25 - 05 -2026

# వనరుల దోపిడి కోసమే యుద్ధాలు





## శాంతి ద్వారానే అభివృద్ధికి సాధ్యం ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ శ్రీధర్ రావు

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఆయిల్ గ్యాస్ , ఖనిజ వనరులు కోసమే అమెరికా యుద్ధాలు చేస్తుందని ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ శ్రీధర్ రావు ఆరోపించారు. ఆదివారం నాడు ప్రజా వైద్యశాల కాన్ఫరెన్స్ హాల్ నందు యుద్ధాలు వద్దు శాంతి కావాలని జిల్లా సదస్సు భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) ఆధ్వర్యంలో జరిగింది. సదస్సుకు బి సుంకన్న అధ్యక్షత వహించగా ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ శ్రీధర్ రావు మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధం రెండో ప్రపంచ యుద్ధంలో కోట్లాదిమంది మరణించారని యుద్ధాల వల్ల ఎలాంటి లాభం లేదు శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఉద్దేశంతో ఇస్కఫ్ సంఘం ఏర్పాటు అయిందని తెలిపారు. ఇస్కఫ్ అంతర్జాతీయ స్థాయిలో శాంతి కోసం కృషి చేస్తుందని, ఒక దేశ పై మరొక దేశం దాడి చేస్తే దానికి వ్యతిరేకంగా ప్రజల చైతన్య చేయడం లక్ష్యంగా శాంతి కోసం ఏళ్ళ తరబడి కృషి చేస్తుందని తెలిపారు.అమెరికా సామ్రాజ్యవాదం ఇతర దేశాలపై పెత్తనం చేస్తూ ఆ దేశంలోని సహజ సంపద వనరులు అన్నిదోపిడీ చేసి అందులో భాగంగా ఏదో రూపంలో ఆ దేశలపై కుట్ర చేస్తూ యుద్ధాలు చేయడం ఆ దేశ ప్రజలను చంపుతున్నారు అనీ ఆరోపించారు. అమెరికా రెండో ప్రపంచ యుద్ధం తర్వాత దాదాపు పది దేశాలపై దాడులు యుద్ధాలు చేసిందని పెద్దన్న పాత్ర పోషించడం కోసమే తమ కాళ్ళ కింద అన్ని దేశాలు ఉండాలని దురుద్దేశంతో పనిచేస్తుందని దీనివల్ల ప్రాణ నష్టం తప్ప అభివృద్ధికి ఏమాత్రం దోహదపడదని తెలిపారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు మాట్లాడుతూ అమెరికా వెనిజులా క్యూబా ఇతర అరబ్ దేశాల్లో ఉన్న ఆయిల్ గ్యాస్ ఖనిజ సంపద దోచుకునేందుకు ఆ దేశాలపై దాడులు చేస్తుందని, అమెరికా సామ్రాజ్యవాదానికి అనేక కమ్యూనిస్టు దేశాలు పోరాడుతున్నాయని తెలిపారు. ఇజ్రాయిల్ అమెరికా సహాయం చేయడం ద్వారా పాలస్తీనా అనే దేశం ప్రపంచ పటంలో లేకుండా చేయడమే లక్ష్యంగా పసిపిల్లలు ,మహిళలను చూడకుండగా నరహంతక హత్యలు చేస్తున్నారని విమర్శించారు. అమెరికా సామ్రాజ్యం అవలంబిస్తున్న పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.శాంతి ఉంటే యుద్ధాలు ఉండవు యుద్ధాలుంటే శాంతి ఉండదు ప్రపంచవ్యాప్తంగా ఆధిపత్యం కోసం ,మత ఆధిపత్యాలు, వనరుల దోపిడీ లక్ష్యంగా యుద్ధాలు జరుగుతున్నాయని శాంతి ఉంటే యుద్ధాలు ఉండవని యుద్ధాలుంటే శాంతి ఉండదని రెండు కూడా విరుద్ధమైన పదాలుగా ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న నేపథ్యంలో శాంతి ద్వారానే అభివృద్ధికి మార్గం అని సీనియర్ లెక్చరర్ సి రమేష్ అన్నారు. ఇస్కఫ్ ప్రచార కార్యదర్శి జీవి శివకుమార్ మాట్లాడుతూ దేశంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి సమస్యలపై స్పందించే గుణం కోల్పోతున్నారని యువతను చైతన్య చేయాల్సిన బాధ్యత మేధావి వర్గంపై ఉందని తెలిపారు.

ఈ సమావేశంలో ఇస్కఫ్ రాష్ట్ర కార్యదర్శి వసంత కుమార్, సీనియర్ అడ్వకేట్ జి నాగ శేషయ్య, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ రాయలసీమ జోనల్ కార్యదర్శి నాగరాజు, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రత్నం ఏసేపు , ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప, ఎన్ మనోర్ మాణిక్యం, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబి రసూల్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, బోయ రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న షాబిర్ భాష, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా నాయకులు నాగేంద్రయ్య డి శ్రీనివాసరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మహేష్, ఏఐటీయూసీ నగర నాయకులు రామాంజనేయులు, రాష్ట్రీయ ఉపాధ్యాయ సంఘం ఎస్టియు నాయకులు వీర చంద్ర, నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్, అభి,తదితరులు పాల్గొన్నారు.

# కళ కల కోసం కాదు కళ ప్రజల కోసం..

### ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి శివయ్య.



**బేతంచెర్ల మే 24( నందిపత్రిక ).** బెతంచెర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ప్ర జానాట్యమండలి సభ్యత్వం కళాకారులకు ఇవ్వడం జరిగింది. అనంతరం శివయ్య మాట్లాడుతూ కళ కల కోసం కాదు.కళ ప్రజల కోసం అని ప్రజా చైతన్యం కోసమని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నిరంతరం ప్రజల్లో ఉండి నేడు జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వివిధ కళారుపాలతో ప్రజలను చైతన్య పరుస్తూ, అంతరించి పోతున్న బుర్రకథలు,తోలుబొమ్మలాట, చెక్కభజన,రంగస్థలం నాటక కోలాటం,పగటి వేశాలు, పొడపోతుల వారి కథలు, గ్రామాల్లో తప్పేట్లు, నవరంగి, మేళం,సన్నాయి మేళం, బుడగ జంగాల కథలు, వృత్తి కళలను కాపాడుకోవాలని,ఏదైతే మనం ఈరోజు ఆనాటి ఆహారం మంచిది అని జొన్న,సంగటి,కొర్ర అన్నము, సామ అన్నం,అర్క అన్నం,సద్ద రొట్టె, చింత కాయ పచ్చడి, రాగి ముద్ద ఆహారం కోరుకుంటున్నామో, ఇప్పుడు మనకు కావాల్సింది ఆనాటి సంగీతం,ఆనాటి పాటలు, ఆనాటి సాహిత్యం, ఆనాటి వీధి నాటకాలు వస్తే,ఈ విష సంకృతి పోతుందని అన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం అంతరించి పోతున్న కళలను కాపాడుకోవడానికి గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు సౌకర్యం,గూడులేని నిరుపేద కళాకారులకు ఇల్ల స్థలాలు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన వారికీ పెన్షన్ ఇవ్వాలని, వారి కళలను ప్రదర్శించడానికి కళా వేదికలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం లో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా నాయకులు చంటి, కళాకారుడు డాన్స్ మాస్టర్ నాయక్,సురేంద్ర,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీగా ఎరుకల రాజు



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎరుకల రాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా ఎరుకల రాజు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ని మరియు యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి పార్టీ కీలక బాధ్యతలు అప్పగించినందుకు అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. నాయకుల సమిష్టి కృషితో నంద్యాల జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా జనరల్ సెక్రటరీ అక్కిమి హనుమంత రెడ్డి 41వ వార్డు ఇంచార్జీ గంగులు ,చిన్న మాధవ స్వామి ,నాయుడు ,పల్లె ప్రతాప్ రెడ్డి ,పామయ్య ,ప్రకాష్ రెడ్డి ,మొహదీన్ ,మధు ,కాంతరావు , మరియు వార్డు యువకులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వ బడుల్లో చేర్చండి.. మీ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించండి..






## సుశిక్షితులైన ఉపాధ్యాయులతో విద్యాబోధనతో మీ పిల్లలు ప్రయోజకులవుతారు ప్రభుత్వ బడుల్లో చదివి నేడు ఎంతోమంది ఉన్నత స్థితిలో ఉన్నారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరంబ్యూరో చీఫ్ మే 24,నంది పత్రిక** "ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని" జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, సదుపాయాలు, సంక్షేమ పథకాలతో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉత్తమ వేదికలుగా నిలుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ఆదివారం భీమవరం పట్టణంలోని దుర్గాపురం ప్రాంతంలో జిల్లా కలెక్టర్ స్వయంగా ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలుసుకుని ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల చేరికలను నూరు శాతం విజయవంతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో సుమారు 1200 ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తుండగా, వాటిలో 6000 మంది సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సామాజిక అవగాహన, లోకజ్ఞానం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు అనేక మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేసిన కలెక్టర్, ఇటీవల పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం ప్రభుత్వ విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రాథమిక దశలో బలమైన పునాది ఏర్పడితే విద్యార్థులు ఉన్నత విద్యలో సులభంగా రాణించగలరని, అలాంటి బలమైన పునాది ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ విశాలమైన తరగతి గదులు, ఆధునిక మౌలిక వసతులు, ఆట మైదానాలు కల్పించిందని తెలిపారు. అదనంగా యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉచిత విద్య వంటి సంక్షేమ పథకాలు విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు, ఇరుకైన తరగతి గదులు, అనుభవం లేని ఉపాధ్యాయులతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన వాతావరణం అందుబాటులో ఉంటుందని తల్లిదండ్రులు గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి ఇంటి వద్ద కూడా కొంత సమయం కేటాయించి చదివిస్తే వారు మరింత ప్రతిభ కనబరుస్తారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేక తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని మోస్తున్నారని, అటువంటి వారికి ప్రభుత్వ పాఠశాలల్లో లభించే సౌకర్యాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు మారదలచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని, విద్యార్థులకు మరింత మెరుగైన విద్యాబోధన అందించే దిశగా కృషి కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డీఈవో ఇ.నారాయణ, తహసిల్దార్ రావి రాంబాబు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మండలంలోని జగ్గారం, గొందిగూడెం గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకొని ఆదివారం గృహప్రవేశాలు చేస్తున్న సందర్భంగా లబ్ధిదారులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. జగ్గారంలో ఆవుల సరిత, తాటి వెంకటమ్మ, గొందిగూడెంలో కొమరం నాగమణి, కంచర్ల దేవి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతోందని అ పేద ప్రజలు సొంతింటిలో సంతోషంగా జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, మాదినేని రాంబాబు, బూరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ లు యేనిక ఉషారాణి, జిమ్మా ఝాన్సీ, ఉపసర్పంచ్ శీలం సంజీవ రెడ్డి, తూము వీరరాఘవులు, ఆవుల రవి, బరాజు సంపత్, చుంచు ఏకాంబరం, సోడే వెంకటేశ్వర్లు, గుండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, గణపారపు వెంకన్న, గొల్లపల్లి నరేష్,తాటి రాంబాబు , వేముల విజయ్, జిమ్మా జంపయ్య, కంబాల వెంకన్న, బట్టి వెంకన్న, కంబాల వెంకన్న, ఆవుల వెంకన్న, భూక్యా శివ నాయక్, పర్సబోయిన సోమలింగం, తహసిల్దార్ సూర్యప్రకాష్ , ఎంపీడీవో ముత్యాలరావు, హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.



## ఏసీ కంటే కూలర్ బెస్టా... ఎలా?

ఈ వేసవిలో ఎండలు మండిపోతున్నాయి. ఉత్తర, మధ్య భారతదేశంలోనే కాదు, తెలుగు రాష్ట్రాల్లోనూ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతున్నాయి. ఈ వేడి నుంచి ఉపశమనం కోసం చాలామంది ఏసీ కొనాలని ఆలోచిస్తుంటారు. అయితే, లక్షలు ఖర్చుపెట్టి ఏసీ కొనడం కంటే, కేవలం రూ.10,000 బడ్జెట్‌లో మంచి ఎయిర్ కూలర్ కొనడమే తెలివైన నిర్ణయం అని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పొడి వాతావరణం ఉండే ప్రాంతాల్లో ఏసీ కన్నా కూలరే ఎన్నో విధాలుగా ఉత్తమం.

ఖర్చులో ఎంతో తేడా

మొదటగా చూసుకోవాల్సింది ఖర్చు. ఒక మంచి డెజర్ట్ ఎయిర్ కూలర్ రూ.8,000 నుంచి రూ.12,000 మధ్యలోనే లభిస్తుంది. అదే ఏసీ కొనాలంటే కనీసం రూ.30,000 నుంచి లక్ష వరకు ఖర్చువుతుంది.

## మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి టీడీపీ కోడుమూరు పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు



**కర్నూలు ప్రతినిధి నంది పత్రిక** కోడుమూరు టిడిపి కెడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మరియు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు కోడుమూరు పట్టణంలోని టిడిపి ఆఫీస్ నందు కేఈ మల్లికార్జున గౌడ్, జిడిపి చైర్మన్ కోడుమూరు మండల కన్వీనర్ ఎల్ రామకృష్ణారెడ్డి మరియు కోడుమూరు పట్టణ అధ్యక్షులు ఎం గంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎల్లప్ప నాయుడు మరియు కిషోర్ ఆమడగుండ్ల వారి అధ్యక్షతన మండలంలోని మరియు కోడుమూరు పట్టణంలోని గ్రామ గ్రామాల్లో పార్టీ గ్రామ అధ్యక్షులు పార్టీ యూనిట్ ఇంచార్జీలు క్లస్టర్లు బూత్ కన్వీనర్లు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ టిడిపి కోడుమూరు పట్టణంలోని టిడిపి ఆఫీసులో సమావేశమై మహానాడు సమీక్షపై సమావేశమయ్యారు కార్యక్రమం లో భాగంగా రామకృష్ణారెడ్డి మరియు గంగాధర్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు పూర్తీ అయ్యి మరియు మహానాడు కార్యక్రమం 27 28 ఈనెల జరగాల్సి ఉంది అయితే కేంద్ర ప్రభుత్వం ఆదేశాల వరకు పిలుపుమేరకు ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం ఉన్నందువలన గ్యాస్ కొరత మరియు క్రూడ్ ఆయిల్ కొరత పెట్రోల్ డీజిల్ కొరత ఉన్నందున నరేంద్ర మోడీ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం ఒక గొప్ప ఆలోచనతో ఇంధనాన్ని వృధా చేయకూడదని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అలాగే టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో వారి పిలుపుమేరకు టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ ఎక్కడ స్థానికంగా నియోజకవర్గాల నుండి జూమ్ మీటింగ్లో ప్రతి క్లస్టర్ 500 మందితో మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఒక స్క్రీన్ ఏర్పాటు చేసుకొని జూమ్ మీటింగ్ ద్వారా మహానాడు కార్యక్రమాన్ని ఎంతో అంగరంగా వైభవంగా జరుపుకొని మన ప్రజా సమస్యల్ని మహానాడులో తెలుపుకొని గ్రామ సమస్యలను అభివృద్ధి దిశగా టిడిపి పార్టీ ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ప్రతి ఒక్కరు ఈ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసి ముందుకు వెళ్లాలని కోరుతూ అలాగే మన గ్రామ నాయకులు యూనిట్ ఇన్చార్జిలు కన్వీనర్లు ప్రతి ఒక్కరు ఐకమత్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో కోడుమూరు సొసైటీ చైర్మన్ త్రివేద్ కుమార్ కోడుమూరు మండల ప్రధాన కార్యదర్శి వెంకటగిరి రాజు గోపాల్ నాయుడు రవి గౌడు మునిస్వామి వర్కురు అయ్యప్ప కల్లపారి మల్లికార్జున రామచంద్రుడు గోవిందు ప్యాలకుర్తి వెంకటేశ్వర్లు సలీం కిష్టాపురం పురుషోత్తం రెడ్డి, బలరాం నాయుడు బడిసా గౌడ్ చేనేత భాస్కర్ ఇంతియాజ్ భాషా శ్రీను బోయ కౌలుట్ల టిడిపి సీనియర్ నాయకులు హనుమంతప్ప పాల్గొన్నారు.



## జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా కొండేటి కళాధర్ నియామకం.



**కేసముద్రం, మే 24(నంది పత్రిక):** మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన కొండేటి కళాధర్ ను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి నియమించారు. తండ్రి ఆశయ సాధనే లక్ష్యంగా, తండ్రి రాజకీయ వారసత్వాన్ని అంది పుచ్చుకుంటూ అడుగులు వేస్తున్న యువ నాయకుడు పార్టీ కోసం చూపిస్తున్న చొరవ, నిరంతరం పార్టీ కోసం కష్టపడుతున్న తీరు గుర్తించి జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా తనకు అవకాశం కల్పించిన మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళినాయక్, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ భూక్య వెంకటేష్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ తరాల వీరేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేంద్ర గౌడ్, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

**నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి...**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి....**

**నంద్యాల క్రైం, మే 24(నంది పత్రిక)** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



## గడ్డి వాములను దగ్ధం చేసిన వారిని వెంటనే శిక్షించాలి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు మండలం బిజెపి మండల ఆధ్యక్షుడు వెంకటేష్ పొన్నకల్ గ్రామంలో నందు తన గడ్డివాములకు కొందరు దుండగులు నిప్పు పెట్టారని తెలియడంతో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఘటన స్థలానికి చేరుకొని పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి అందాల్సిన అన్ని సహాయ సహకారాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. బి సి లను గ్రామాలలో రాజకీయంగా ఏదగకుండా ఉండేందుకు ఇలాంటి పిరికి పంద చర్యలకు పునుకున్న దుష్ట శక్తులు ఎవరైనా సరే శిక్ష అనుభవించి తీరల్సిందేనని గతంలో కూడ ఇదే కార్యకర్త మీద అనేక రకాలుగా దాడులు జరిగాయని ఇది కేవలం ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులే తప్ప వేరొకటి కాదని బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్ రాష్ట్ర నాయకత్వం ఈ విషయంపై సీరియస్ గా ఉందని ఆయన అన్నారు. గతంలో వెంకటేష్ పై జరిగిన నాలుగు దాడులలో నిందితులని శిక్షించక పోవడంతోనే దుండగులు మరొక దాడికి పూనుకునేలా దీనికి అవకాశం ఇస్తున్నారని ఆయన అన్నారు. పరామర్శించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకులు పరిగెల మురళికృష్ణ కునిగిరి నీలకంఠ వేల్పుల గోపాల్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు కృష్ణగిరి మండల అధ్యక్షుడు రామలింగం, యువ నాయకులు శివశంకర్ ఆనంద్, హరి, మధుతారక్, బలరాం, భరత్ రామాంజనేయులు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా బక్రీద్ జరుపుకోవాలి

**- ఎస్ ఐ జయ శేఖర్**




**కొత్తపల్లి - నంది పత్రిక :** ముస్లీంలు జరగబోయే బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ జయశేఖర్ సూచించారు. ఆదివారం సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్ నందు ముస్లీంలు మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ మతసమరస్యాన్ని పాటించి గ్రామాల్లో పండగలను శాంతియుతంగా చేసుకోవాలన్నారు. ఈనెల 28 వ తేదిన ముస్లీంటు జరుపుకోబోయే బక్రీద్ పర్వదినాన్ని ఎటువంటి అల్లర్లకు తావులేకుండా జరుపుకోవాలని సూచించారు. పండగల సమయంలో గ్రామాల్లో అన్ని మతాల వారు మతసామరస్యాన్ని పాటించాలన్నారు. ఎక్కడైన గొడవలు, అల్లర్లు జరిగిన, అటువంటి వాటికి ప్రోత్సహించిన వారిని ఎంతటివారైనా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. అల్లర్లు జరగకుండా చూసుకోవడం కమిటీ పెద్దల బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరు ప్రశాంతంగా బక్రీద్ను జరిపుకోవాలని సూచించారు.



## పేకాట రాయులు అరెస్ట్.. నగదు స్వాధీనం.

**ఎస్సై మణికంఠ బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ స్టేషన్.**



**నందికొట్కూరు మే 24( నంది పత్రిక )**నందికొట్కూరు మండల పరిధిలోని దామ గట్ల గ్రామంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రాబడిన సమాచారం మేరకు ఆదివారం ఎస్సై మణి కంఠ తన సిబ్బందితో కలిసి దామగట్ల గ్రామంలోని ఆకస్మిత దాడులు కొనసాగించారు. గ్రామములో సుంకులమ్మా గుడి కుంట సమీపంలో కంప చెట్లలలో 6గురు వ్యక్తులు అందర్ బహార్ అను పేకాట ఆడుతూన్న వారిని పట్టుకోవడం జరిగిందని వారి వద్ద నుండి 10,630 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ మణికంఠ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు (మే 25న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఎండలు తీవ్రత దృష్ట్యా నడవలేని, మంచానికే పరిమితం అయిన, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎవ్వరి కూడా పి జి ఆర్ ఎస్ కు తీసుకురావద్దు**

**వేసవి దృష్ట్యా పిజిఆర్ఎస్ కు వచ్చే ప్రజలు తగు జాగ్రత్తలతో హాజరు కావాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరంబ్యూరో చీఫ్ : మే 24,నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ఈ నెల 25వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చని సూచించారు. వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా నడవలేని వారు, మంచానికే పరిమితమైన వారు, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పిజిఆర్ఎస్ కేంద్రాలకు తీసుకురావద్దని తెలిపారు. అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియజేయవచ్చని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాలను కూడా ప్రజలు వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## జిల్లాలో జనగణన గృహ జాబితా లెక్కింపు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం బ్యూరో చీఫ్ మే 24నంది పత్రిక** జిల్లాలో నిర్వహిస్తున్న జనగణన గృహ జాబితా లెక్కింపు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం భీమవరం మున్సిపాలిటీ పరిధిలోని దుర్గాపురం ప్రాంతంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గృహ జాబితా నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించి, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్లతో మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్న వివరాలు, నమోదు విధానం, ప్రజల స్పందన తదితర అంశాలపై ఆరా తీశారు. గృహాల వివరాలు నమోదు చేసే సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియ దేశాభివృద్ధి ప్రణాళికలకు ఎంతో కీలకమని, ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. గృహ జాబితా లెక్కింపు కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు మర్యాదపూర్వకంగా వ్యవహరించి, అవసరమైన సమాచారాన్ని సక్రమంగా నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మద్రాపు సన్యాసిరావు, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## .'కాక్రోచ్ జనతా పార్టీ'పై టీడీపీ స్పందన

సోషల్ మీడియాలో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న వ్యంగ్యాస్త్ర ఉద్యమం 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ)పై టీడీపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉద్యమం యువతలో నెలకొన్న నిజమైన ఆకాంక్షలు, ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో వారికున్న నిరాశకు అద్దం పడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని కేవలం హాస్యంగా కొట్టిపారేయకుండా, విధాన రూపకర్తలు తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశంగా ఆయన పేర్కొన్నారు. యువత అంచనాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని ఈ పరిణామం సూచిస్తోందని పల్లా అన్నారు. ఉద్యోగాల కల్పన, ఆర్థికాభివృద్ధి, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు యువత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఆయన ప్రశంసించారు. అదే సమయంలో, ఆన్‌లైన్ వేదికలపై జరిగే చర్చల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, బాహ్య శక్తులు ఈ పరిస్థితిని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ పార్టీ కట్టుబడి ఉందని పల్లా స్పష్టం చేశారు.

# జొన్నల కొనుగోలు విషయంలో తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం : టిడిపి నాయకులు

**నంది పత్రిక గడివేముల** జొన్న రైతుల అన్నదాలు చూసి ఓర్వలేకే ఈ బురద చల్లే కార్యక్రమం మంచాలకట్ట శ్రీనివాస రెడ్డి, పంట దిలీప్ కుమార్ రెడ్డి రైతులకు పార్టీ రంగులు పులిమే ప్రక్రియ వైసీపీ నాయకులు చేపడుతునారన్నారని మాజీ ఎంపీపీ మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని బూజునూరు గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు పంట దిలీప్ కుమార్ రెడ్డి ఇంటిదగ్గర ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాణ్యం ఎమ్మెల్యే చరితమ్మ గారు అధికారులకు ఎటువంటి పార్టీలు చూడకుండా రిజిస్ట్రేషన్ల ప్రకారం కొనుగోలు చేయాలని మొదట్లోనే ఆదేశించారన్నారు. ఆ ప్రకారమే ఇప్పటి వరకు జరుగుతుందని, ఎటువంటి పార్టీల ప్రకారం కొనుగోలు చేయడం లేదని తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన 24 గంటల్లో డబ్బు జమవడంతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని దురుద్దేశంతో ఈ అసత్య ఆరోపణలకు పూనుకున్నారు. గతంలో వారి ప్రభుత్వ ఉన్నప్పుడు జొన్నలు కొనుగోలు విషయంలో సంచులు తీసుకొని సంచులను ఇంట్లో దాచిపెట్టుకొని వారికి వారి పార్టీలకు చెందిన వారికి మాత్రమే సంచులు ఇచ్చి జొన్నలు అమ్ముకున్నారన్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు పంట దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జొన్నల రైతుల ఆనందాలు చూసి ఓర్వలేకే ఈ బురద చల్లే కార్యక్రమం చేపడుతున్నారని దుయ్యబట్టారు. జిల్లాలో 30 వేల మెట్రిక్ టన్నుల కేటాయింపులు జరిగితే ఒక్క గడివేముల మండలానికి 10వేల మెట్రిక్ టన్నులు కేటాయింపు జరిగిందని, కేటాయింపులు ముగిసిన తర్వాత కూడా ట్రక్కు సీట్లు లేని వాహనాలు బారులు తీరగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత చొరవ తీసుకొని కలెక్టర్ గారి తో మాట్లాడి ప్రత్యేక అనుమతితో 2000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలుకు అనుమతించేటట్లుగా చేసి ట్రక్ సీట్లు ఇప్పించడంతో గోడౌన్ వద్ద క్యూలో ఉన్న వాహనాలలో ఉన్న ధాన్యం దిగుమతి చేశారు. ఇంకా రెండు రోజుల్లో 5000 మెట్రిక్ టన్నుల అనుమతికి మంజూరు అవుతుందన్నారు. జొన్న రైతులు ఆనందాలు చూసి రైతులకు పార్టీ రంగులు పులిమే ప్రక్రియ వైసీపీ నాయకులు చేపడుతునారన్నారు. మాజీ ఎం. ఎల్. ఏ అయి ఉండి కూడా ఇన్ని అవాస్తవాలు మాట్లాడి రైతులను భయభ్రాంతులను గురి చేయడం తీవ్ర విచారకరమన్నారు. కాటసాని వెంట నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులవి వారి కుటుంబాలవి జొన్నలు ప్రభుత్వానికి అమ్మి, సొమ్ముచేసుకుని నిరసనలో పాల్గొని, ప్రభుత్వం పార్టీల పరంగా జొన్నలు కొనుగోలు చేస్తుందని తెలపడం తీవ్ర విచారకర మన్నారు. ప్రజలను గమనిస్తున్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో రైతులపై పార్టీ రంగులు చల్లే వైసీపీ పార్టీకి బుద్ధి చెప్తారని తెలిపారు. మండలంలో ప్రతి ఒక్క రైతు జొన్నలు ప్రభుత్వం కొంటుందని ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే తెలివినట్లు మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు అంగజాల కృష్ణ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు దేశం సత్యనారా యణరెడ్డి, వ్యవసాయ మిషనరీ డైరెక్టర్ వడ్డు లక్ష్మీదేవి, బిలకల గూడూరు టిడిపి నాయకులు సుదర్శన్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి రఫీక్, కొర్రపోలురు టిడిపి నాయకులు జయన్న, కరిముద్దల టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, బత్తుల సుభద్రమ్మ, అంగజాల శ్రీనివాస్ యాదవ్, తిరుపాడు యుగంధర్ రెడ్డి, గిరిబాబు,

కొరటమద్ది సుకుమార్ ఆచారి, భూములు టిడిపి నాయకులు పంట రామచంద్రారెడ్డి, చిందుకూరు సత్యనారాయణ రెడ్డి, గడిగరేవుల కంది శ్రీనివాసు, గ్రంధి వేముల రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈ నెల 25 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - డిఆర్ఓమల్లికార్జునుడు**

**వై ఎస్ ఆర్ కడపబ్యూరో చీఫ్ ,మే 24:నంది పత్రిక** ఈ నెల 25 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డి ఆర్ ఓ మల్లికార్జునుడు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు ఈ నెల 25 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.లిప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్ )" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు

# జిల్లా వ్యాప్తంగా 'కార్డెన్ అండ్ సెర్చ్' ఆపరేషన్లు

**నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం**

**ప్రజల్లో భద్రతాభావం కల్పించేందుకు ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలు**

**నంద్యాల క్రైం, మే24(నంది పత్రిక)** నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా గుర్తించి అరికట్టేందుకు, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని మరింత బలపరిచేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఆదేశాలమేరకు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో శనివారం అర్ధరాత్రి, ఆదివారం తెల్లవారుజామున ముమ్మరంగా 'కార్డెన్ అండ్ సెర్చ్' (కార్డన్ అండ్ సెర్చ్ ) ఆపరేషన్లు నిర్వహించారు. ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా, ముఖ్యంగా మాదకద్రవ్యాల (డ్రగ్స్ & గంజాయి) నియంత్రణ కొరకు ఈ తనిఖీలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, రౌడీషీటర్లు ,నేర చరిత్ర గల వారి ఇల్లు పరిసర ప్రాంతాలలో తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని పలు మోటార్ సైకిల్లు ఆటోలు స్వాధీనం చేసుకోవడంతో పాటు నాటు సారాయి ,అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పలు సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలలో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

**తనిఖీలు జరిగిన ప్రాంతాల వివరాలు:**

1.వెలుగోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగడగూడూరు గ్రామం 2.నందికొట్కూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శికారిపేట 3.సుండిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడి తండా నందు 4. జూపాడుబంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని తుడిచెర్ల గ్రామం 5.ఎన్. రాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతమ్మతండా గ్రామం నందు పోలీసులు ప్రత్యేక బలగాలతో ప్రతి ఇల్లూ, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ "జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ లేదు. ప్రజల రక్షణే మా మొదటి ప్రాధాన్యత. ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల (డ్రగ్స్, గంజాయి) రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటాం మరియు గ్రామాల్లో, పట్టణాల్లో అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112, 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి." ఈ తనిఖీల్లో సంబంధిత ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు, మరియు పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలు ఆపదస మయంలో శక్తి టీం సహాయం తీసుకోండి.

**సైబర్ నేరాలపై జాగ్రత్తలు పాటించండి.**



**నంద్యాల సిటీ బ్యూరో మే 24 ( నంది పత్రిక )** మహిళలు ఆపదస మయంలో శక్తి టీం సేవలు ఉపయోగించుకోవాలని సి ఐ లు జయరాములు,ఈశ్వరయ్య లు పేర్కొన్నారు.నంద్యాల మండలం పాండురంగాపురం లో మహిళా సాధికారికత,సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఏదైనా సమస్య వచ్చినప్పుడు సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను కానీ 112 కాల్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయం తీసుకోవచ్చున్నారు.ఒంటరి మహిళలు ఏదయినా పని నిమిత్తం హెడ్ క్వాటర్ కు వచ్చినప్పుడు పని అయిపోయిన తర్వాత తిరుగు ప్రయాణానికి పోవడానికి ఇబ్బంది ఉంటే శక్తి యాప్ లోని పిక్షర్ ఉపయోగించుకొని వన్ స్టాప్ సెంటర్ సహాయం తీసుకోవచ్చున్నారు.వన్ స్టాప్ సెంటర్ నుంచి ఒక వాహనం పంపించి మిమ్మల్ని అక్కడికి తీసుకొని పోయిబోజన వసతి కల్పించి రక్షణగా కొంత మంది మహిళా పోలీసులను పంపించే సౌకర్యం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారు.మహిళల సంరక్షణ కోసం శక్తి యాప్ లు ఏర్పాటుచేసిందన్నారు.మహిళల హక్కులు ఆర్థిక స్వాలంభన ,స్వీయ రక్షణ,విద్యా ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన కల్పించారు.పెరుగుతున్న సైబర్ నేరాలపై చర్చిస్తూ మొబైల్ ఫోన్ మోసాలు, ఓటీపీ మోసాలు,ఫేక్ లింకులు,సోషల్ మీడియా మోసాలు,బ్యాంకింగ్ ఫెడ్ పై జాగ్రత్తలు ఎలా ఉండాలో మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై,మహిళా పోలీసులు,తాలుకా పోలీసులు పాల్గొన్నారు.






# వైసిపీ విధ్వంస పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జాడ లేదు





**బనగానపల్లె నియోజకవర్గ స్థాయి మినీ మహానాడులో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**

**బనగానపల్లె మే 24నందిపత్రిక** ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనలో రాష్ట్రములో అభివృద్ధి జాడే లేక రాష్ట్రం ఎండమావి అయిందని రాష్ట్ర మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానికంగా ఓ ఫంక్షనల్ భవనంలో మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గం లోని మండలాలు గ్రామాలనుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తు ఐదేళ్ల వైసీపీ పాలన పై తనదైన శైలిలో విమర్శించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అంతా కలిసి ముకుమ్మడిగా నిర్వహించుకునే పండుగ మహానాడు అని ఈ ఏడాది మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో వర్చువల్గా మహానాడు నిర్వహిస్తున్నము ఈ కార్యక్రమానికి వర్చువల్ గా బనగానపల్లె నియోజకవర్గం క్లస్టర్, బూత్, యూనిట్ ఇన్చార్జిలు, సభ్యులు హాజరు కావాలని ఈ రోజు సమావేశానికి హాజరైన వారంతా సభ్యత్వ కార్డు ద్వారా మై టిడిపి యాప్ లో నమోదు చేసుకోవాలన్నారు ఐదేళ్ల వైసీపీ పాలన పై మాట్లాడుతూ వారి విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు.2014 - 19 మధ్య రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపినప్పటికీ ఒక్క ఛాన్స్ అంటూ.. మోసపూరిత హామీలతో వైసిపి గెలిచింది వారి విధ్వంస పాలనతో పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోయాయి.టిడిపి కార్యకర్తలు, నేతలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టి వేధించారు పరిశ్రమల రాక రాష్ట్రంలో గత ఐదేళ్లు అభివృద్ధి లేకుండా పోయింది వైసీపీ కి గత ఎన్నికల్లో ప్రజలు 151 సీట్లు ఇచ్చారు దాదాపు రాయలసీమలో క్లీన్ స్వీప్ చేసిన పరిస్థితి. అయితే ఐదేళ్లు గడిచేటప్పటికీ సీమ ప్రజలు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు.. ప్రజలు అన్ని గమనించి 11 సీట్లకు పరిమితం చేశారని ఎద్దేవా చేశారు.నేడు కూటమి ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న సూపర్ 6 ను సూపర్ సక్సెస్ చేసాము,16 వేల టీచర్లు, 6000 కానిస్టేబుల్ ఉద్యోగాలు అందించాం.నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే 6 లక్షల ఉద్యోగాలు కల్పించాం అనేక పరిశ్రమలను తీసుకొస్తున్నము..త్వరలో వాటి ఫలాలు రుచి చూస్తారు అని ప్రభుత్వ అభివృద్ధి ని వివరించారు అదే సమయంలో రెండేళ్ల పాలనలో ఏం చేసామో ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే అర్హులైన లబ్ధిదారులకు త్వరలో కొత్త పింఛన్లు కూడా అందజేయనున్నాం.చేసిన అభివృద్ధి - అందిస్తున్న సంక్షేమ ఫలాలు సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని కార్యకర్తలకు సూచించారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం చేపట్టిన టాప్ 10 లో బనగానపల్లి ఉంటుంది.బనగానపల్లెలో తెలుగుదేశం పార్టీ ఎంత బలంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనం దేశంలో ఎక్కడా లేని విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా ప్రమాద బీమా అందిస్తున్నాం అని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలి.కూటమి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ నేతలు, కార్యకర్తలపై ఉంది అని నాయకులకు బోధ చేశారు నేను మంత్రిగా అమరావతిలో ఎక్కువ సమయం వెచ్చించాల్సిన సందర్భంలో స్థానికంగా పార్టీ నేతలు కార్యకర్తలే ముందుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని నడిపించాలి అని పార్టీ నేతలు కార్యకర్తలకు సూచించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# రైతాంగానికి అండగా కూటమి ప్రభుత్వం

**వ్యవసాయం నుంచి ఆక్వా వరకు ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి**

**ఎండలు, మార్కెట్ సంక్షోభాలపై హై అలర్ట్**

**ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారంపై మంత్రి అచ్చెన్నాయుడు ఫోకస్**

**ప్రకృతి సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధం**

**రైతులకు సాంకేతిక సహాయం, సబ్సిడీలు, మార్కెట్ మద్దతు**

**రైతులు ఆందోళన చెందవద్దు**


**రైతు ప్రయోజనాల పరిరక్షణలో రాజీ లేదు**

**వైసీపీ అసత్య ప్రచారాలపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫైర్**

**గత ఐదేళ్లు రైతులు అగాదంలోకి వెళ్లారు...కూటమి ప్రభుత్వంలోనే మంచి ధరలు లభిస్తున్నాయన్న మంత్రి అచ్చెన్న**

**అమరావతి, బ్యూరో చీఫ్ మే 24:నంది పత్రిక**
రాష్ట్రంలో రైతులు, పౌల్ట్రీ, ఉద్యాన, ఆక్వా రంగాలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై కూటమి ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా పనిచేస్తోందని, రైతాంగ ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ,అనుబంధ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. యూరియా లభ్యత నుంచి మొక్కజొన్న ధరలు, రొయ్యల మార్కెట్ పరిస్థితులు, కొబ్బరి రైతుల సమస్యలు, అనంతపురం నీటి ఎద్దడి వరకు ప్రతి అంశంపై వ్యవసాయ, అనుబంధ శాఖల డైరెక్టర్స్ తో మంత్రి జూమ్ సమావేశం నిర్వహించి ప్రతి అంశంపై లోతైన చర్చ జరిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతు సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రాజీ పడదు. ప్రజా సమస్యలను పరిష్కరించడం మా లక్ష్యం. కానీ వైసీపీ నాయకులు మాత్రం సమస్యల పరిష్కారంపై కాకుండా రాజకీయ లాభాల కోసం అబద్ధాల ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు వాస్తవాలను బాగా అర్థం చేసుకుంటున్నారు అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేకుండా సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అధికారులు వివరించారు. అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా మార్కెట్ పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోంది. మధ్యవర్తుల దోపిడీని అరికట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం కారణంగా వచ్చిన తాత్కాలిక పరిస్థితులను అధిగమించేందుకు మత్స్యశాఖ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సమావేశంలో చర్చించారు. కొబ్బరి రైతులకు మద్దతుగా మార్కెటింగ్ అవకాశాలు పెంచడం, సహాయక చర్యలు చేపట్టడం పై ఉద్యానవన శాఖకు మంత్రి దిశానిర్దేశం చేశారు. నీటి ఎద్దడిపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, సాగు, తాగునీటి అవసరాల కోసం ప్రత్యామ్నాయ చర్యలు అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అసాధారణ ఎండలు, వాతావరణ మార్పులు, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు వంటి సవాళ్ల మధ్య కూడా రైతులు, పౌల్ట్రీ, ఆక్వా, ఉద్యాన రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 45 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్న భీకర ఉష్ణోగ్రతల కారణంగా పౌల్ట్రీ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, గత నాలుగు రోజులుగా నమోదైన వడగాల్పుల ప్రభావంతో రాష్ట్రంలోని సుమారు 5.5 కోట్ల కమర్షియల్ లేయర్ కోళ్లలో 2.5 శాతం నుంచి 3.5 శాతం వరకు మరణాలు సంభవించినట్లు ప్రాథమిక అంచనా అని వెల్లడించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని, పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఒక్క కోడికి రూ.100 చొప్పున గరిష్టంగా 100 కోళ్ల వరకు, ఒక్క లబ్ధిదారునికి గరిష్టంగా రూ.10,000 వరకు పరిహారం అందించవచ్చని పేర్కొన్నారు. అయితే నష్టం అంచనా రూ.10,000 కంటే అధికంగా ఉన్న సందర్భాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా ప్రత్యేక సహాయం అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.గతం ప్రభుత్వంలో 2020-21 ఖరీఫ్‌లో 1,98,092 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రూ.95.62 కోట్ల నష్టం, అదే ఏడాది రబీలో 2,98,391 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రూ.91.50 కోట్ల నష్టం, 2021-22 రబీలో 2,762 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రూ.0.19 కోట్ల నష్టం, 2022-23 రబీలో 71,064 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లతో రూ.2.44 కోట్ల నష్టం సంభవించినప్పటికీ ప్రస్తుతం రైతులకు నష్టం లేకుండా సమర్థవంతమైన విధానంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. రైతులను కాపాడేందుకు మార్క్ ఫెడ్ ద్వారా 2.04 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను ఎం ఎస్ పి వద్ద కొనుగోలు చేయాలని నిర్ణయించి, ప్రైస్ స్టేబిలిజషన్ ఫండ్ (పి ఎస్ ఎఫ్ ) నుంచి రూ.630 కోట్ల అడ్వాన్స్ మంజూరు చేయాలని కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించామని తెలిపారు. అనంతపురం జిల్లాలో గార్లదిన్నె, సింగనమల, బుక్కరాయసముద్రం, కంబదూరు, సెట్టూరు, ఆత్మకూరు, యాడికి మండలాల్లోని సుమారు 37 వేల హెక్టార్ల బత్తాయి, నిమ్మ విస్తీర్ణంలో దాదాపు 2,260 హెక్టార్లు నీటి ఎద్దడికి గురైనట్లు వివరించారు. రెండు నెలల క్రితమే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, డ్రిప్ ఇరిగేషన్ ఆటోమేషన్ పథకానికి హెక్టారుకు రూ.40 వేల వ్యయంపై రూ.22 వేల రాయితీ, డబుల్ లేటరల్ డ్రిప్ వ్యవస్థకు హెక్టారుకు రూ.41,850 వరకు సబ్సిడీ, 20×20×3 మీటర్ల రైతు నీటి కుంటలకు రూ.90 వేల రాయితీతో పాటు ఫెన్సింగ్‌కు అదనంగా రూ.15 వేల సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. వీడ్ మ్యాట్ వినియోగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సుమారు 1.10 లక్షల ఎకరాల్లో సాగవుతున్న కొబ్బరి పంటలో గత ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు నమోదైన భారీ వర్షాలు, అధిక తేమ, తగినంత సూర్యరశ్మి లేకపోవడం వల్ల పువ్వులు, పిందెలు



రాలిపోవడంతో దిగుబడులు తగ్గాయని తెలిపారు. సాధారణంగా ఎకరాకు 1,000 నుంచి 1,200 కాయల దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో 600 నుంచి 800 కాయలకే పరిమితమైందన్నారు. అయితే ఇది పూర్తిగా తాత్కాలిక పరిస్థితి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం కొత్త కొబ్బరి కురిడి వెయ్యింటికి రూ.15,000, పాతకాయ గండేరా రూ.30,000, గుటుగుటు రూ.25,000, కొత్తకాయ గండేరా రూ.28,000, కొత్తకాయ గుటుగుటు రూ.24,000, పాత ముక్కుడు కాయ రూ.15,00016,000, కొత్త సచ్చి కాయ రూ.15,00016,000 మధ్య ధర పలుకుతోందని, కొబ్బరి నూనె 15 కిలోల టిన్ రూ.5,000, కిలో ధర సుమారు రూ.350గా ఉందని తెలిపారు. జ్యేష్ఠ మాసం ముగిసిన వెంటనే ఉత్తరాది రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు. మరోవైపు రొయ్యల రైతులకు సీయి ఏపీ రీజియన్ పూర్తి భరోసా ఇచ్చిందని, అంతర్జాతీయంగా ఈక్వడార్ తదితర దేశాల్లో ధరలు తగ్గినా, ఒడిశా , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ధరల పతనం ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ రైతుల ప్రయోజనాల కోసం 100 కౌంట్ రొయ్యలకు కిలోకు రూ.230, 40 కౌంట్‌కు రూ.330, 30 కౌంట్‌కు రూ.430 ధరలను ఈ నెలాఖరు వరకు కొనసాగిస్తున్నట్లు ప్రకటించిందన్నారు. చిన్న సైజు రొయ్యలను తొందరపడి హార్వెస్ట్ చేయవద్దని, ప్రకటించిన ధరల కంటే తక్కువకు అమ్మవద్దని రైతులకు సూచించారు. గత వారం ఆక్వా ఫీడ్ రేట్లు పెరుగుతున్నాయనే రైతుల ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి సెక్రటేరియట్‌లో ఆక్వా అడ్వైజరీ కమిటీతో అత్యవసర సమావేశం నిర్వహించిందని మంత్రి తెలిపారు. ఆ సమావేశంలో ఫీడ్ ధరల పెరుగుదలను తాత్కాలికంగా నిలిపివేసి, పూర్తి విచారణ అనంతరం ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసినట్లు చెప్పారు. రైతులు ఆందోళన చెందకుండా జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు, డిస్కమ్ అధికారులు సమన్వయంతో సమావేశాలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని, రైతు ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ, పౌల్ట్రీ, ఉద్యాన, ఆక్వా రంగాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ జూమ్ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, వ్యవసాయ, మత్స్య, ఉద్యానవన, పశుసంవర్ధక, మార్కెటింగ్ శాఖల డైరెక్టర్స్ పాల్గొన్నారు.

## కేసముద్రంలో వడదెబ్బతో వృద్ధుడు మృతి.



**కేసముద్రం, మే 24(నంది పత్రిక):**భానుడి భగభగలకు మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం మండలం బడి తండాలో మరో ప్రాణం గాల్లో కలిసింది. రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రతకు తాళలేక వడదెబ్బతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. కేసముద్రం మండలం బడితండా చెందిన అజ్మీర లచ్యా(80) గత రెండు రోజులుగా తీవ్రమైన వడదెబ్బకు గురయ్యాడు. ఎండల ప్రభావంతో ఒక్కసారిగా వాంతులు, విరోచనాలు ప్రారంభం కావడంతో శరీరం పూర్తిగా క్షీణించింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. పరిస్థితి విషమించడంతో ఆదివారం కన్నుమూశారు. అజ్మీర లచ్యాకు భార్య లక్ష్మి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు

## తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కేతిరి ఉప్పలయ్య



**కేసముద్రం, మే 24(నంది పత్రిక):**తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కేతిరి ఉప్పలయ్య, బేరువాడ గ్రామానికి చెందిన పేరం బక్కయ్యను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూతాటి కుమార్, జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి, జిల్లా ఇంచార్జీ కట్ల పాపయ్య, జిల్లా కార్యదర్శి పళ్లకొండ రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాగ మల్లయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు, బామండ్లపల్లి సర్పంచ్ కోట ఎల్లేష్, కట్ల పెద్ద రవీందర్ లకు కృత్ఞతలు తెలిపారు. సంఘంలోని అందరినీ కలుపుకొని ఎటువంటి బేషజాలు లేకుండా సంఘం అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తామని తెలిపారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్, మే 24(నంది పత్రిక):**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అధికారులందరూ క్షేత్రస్థాయి కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నందున అందుబాటులో లేకపోవడంతో ప్రజల సౌకర్యార్థం నేడు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు ప్రజావాణి దరఖాస్తులతో కార్యాలయానికి రావద్దని ఆమె కోరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**జిల్లాలో 'స్టాప్ - వాష్ అండ్ గో'**


**అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు హైవేలపై ప్రత్యేక నిఘా**

**వాహన చోదకులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**

**నంద్యాల క్రైం, మే 24(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా ప్రధాన రహదారులలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిరోజు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించడం జరుగుతుంది. రాత్రి సమయాల్లో ప్రయాణించే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. రాత్రి వేళల్లో మరియు తెల్లవారుజామున నిద్రమత్తు కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు వాహనాలను నిలిపివేస్తున్నారు. డ్రైవర్ల ముఖాలు కడుక్కునేలా చేసి, వారు సేదతీరిన తర్వాతే వాహనాలను ముందుకు అనుమతిస్తున్నారు. ప్రధాన హైవేలపై విస్తృత తనిఖీలు: కడప - నంద్యాల హైవే, కర్నూలు - విజయవాడ హైవే, నంద్యాల నుండి కర్నూలు ఎన్ హెచ్ 44 హైవే, కర్నూలు నుండి బెంగళూరు వైపు వెళ్లే ప్రధాన రహదారులు. పై రహదారులతో పాటు జిల్లాలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని ముమ్మరంగా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి వేళల్లో తిరిగే ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సులు మరియు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ఆపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు సక్రమంగా ఉన్నాయో లేదో నిశితంగా పరిశీలిస్తు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు** వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్లు ఖచ్చితంగా భద్రతా ప్రమాణాలు, జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని పోలీసులు స్పష్టం చేశారు. అతివేగంతో వాహనాలు నడపడం. రాంగ్ రూట్ (తప్పుడు మార్గం) లో ప్రయాణించడం. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం మొదలగు నిబంధనల ఉల్లంఘునలకు పాల్పడే డ్రైవర్లపై మరియు వాహన యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా పోలీసులు ఈ ప్రకటన ద్వారా హెచ్చరించారు. ప్రజల సురక్షిత ప్రయాణానికి వాహనదారులు, ప్రయాణికులు పోలీసులకు సహకరించాలని కోరారు.



# 'ఎబోలా'పై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం!

**-కాంగో, ఉగాండా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వైద్య పరీక్షలు చేసేలా చర్యలు**

**-విశాఖ, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ విమానాశ్రయాలపై ప్రత్యేక దృష్టి!**

**అన్ని జిల్లాలకు ప్రత్యేక ఆదేశాలు**

**-రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**విజయవాడ బ్యూరో చీఫ్ మే 24 నంది పత్రిక** ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల్లో ఎబోలా వైరస్ విస్తృతి, కేసులు, మరణాల నమోదు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ముఖ్యశీగా కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో 'ఏబోలా' వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీచేసిన హెచ్చరికలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు వస్తున్న ప్రత్యేక మార్గదర్శకాలు, సలహాలు, సూచనల ఆధారంగా 'ఏబోలా' వైరస్ వ్యాప్తి, కేసులను సమర్థంగా ఎదుర్కొనేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిద్ధంగా ఉందని మంత్రి ప్రకటించారు. ఆఫ్రికాలోని కాశీగో, ఉగాండా దేశాల్లో ఎబోలా తీవ్రత రోజురోజుకీ పెరుగుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో సదరు దేశాల నుంచి రాష్ట్రంలోనికి వైజాగ్, తిరుపతి, విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుల ద్వారా వచ్చే ప్రయాణికులు, పర్యాటకులను (ట్రావెల్ హిస్టరీ ఆధారంగా) వైరస్ నిర్ధారణ పరీక్షలు చేసే విషయంలో ఎయిర్ పోర్ట్ అథార్టీ, సదరు జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నేడొక ప్రకటనలో తెలిపారు. వైరస్ లక్షణాలు కలిగిన వారిని వెంటనే క్వారంటైన్ చేసి, పక్కనున్న వారికి కూడా వెంటనే వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు. విశాఖ ఓడరేవు అధికారులతో కూడా మాట్లాడి, ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించామని చెప్పారు. విమానాల ద్వారా కాకుండా రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారి విషయంలోనూ అవసరమైన చర్యలు ఉంటాయన్నారు. ఎబోలా వైరస్ పీడిత దేశాల నుంచి దేశంలోని వచ్చే ప్రయాణికుల వివరాలను కేంద్ర ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని, ఇందుకు అనుగుణంగా అవసరమైన సమాచారాన్ని సదరు రాష్ట్రాలకు పంపుతోందని తెలిపారు. కొవిడ్ హయాంనాటి అనుభవాలు దృష్టిలో పెట్టుకుని 'ఏబోలా' విషయంలో ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితులు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై 'యాక్షన్ ప్లాన్' సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎం , ఆశ వర్కర్ల నుంచి స్థాయి నుశీచి అందర్నీ 'వర్చువల్' సమావేశాల ద్వారా అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు.

**ఐసోలేషన్ వార్డులు సిద్ధం!** అంతర్జాతీయ విమానాశ్రయాల నగరాల్లోని టీచింగ్ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసే 'ఐసోలేషన్' వార్డుల్లో 15 పడకల చొప్పున ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేంద్రం నుంచి వస్తున్న సమాచారాన్ని జిల్లాలకు పంపుతూ అందర్ని అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. పీపీఈ , వైరస్ నిర్ధారణ పరీక్షల కిట్లు తక్షణ అవసరాలకు సరిపడ ఉన్నాయని తెలిపారు.

**ప్రయాణాలు చేయకపోవడం మంచిది!**కేంద్ర ప్రభుత్వం జారీచేసిన అడ్వయిజరీ మేరకు ప్రజలు అత్యవసరమైతే తప్ప, కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు ప్రయాణించొద్దని మంత్రి శ్రీ స త్యకుమార్ విజ్ఞప్తిచేశారు. గత మూడు వారాల కిందట ఎబోలో ప్రభావిత దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చిన వారు అనారోగ్యంగా ఉంటే జిల్లా అధికారులకు సమాచారాన్ని ఇవ్వాలని మంత్రి ప్రజలకు సూచించారు. దీనివల్ల అవసరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.

**లక్షణాలు!** ఎబోలా (బుండిబుగ్యో) వైరస్ కేవలం వారాల వ్యవధిలోనే మూడు దేశాల్లోని అనేకమందికి సోకింది. భౌగోళికంగా కూడా ఈ వ్యాధి వ్యాపించిన ప్రదేశంలో కట్టడి చేయడం కష్టం. వైరస్ సోకిన వారికి కొన్నివారాలపాటు లక్షణాలు బయటపడవు. దీనివల్ల ఎక్కువ మందికి తక్కువ వ్యవధిలో సోకే అవకాశం ఉంది. సాధారణ జ్వరం, అకస్మాత్తుగా జ్వరం పెరిగిపోవడం, శరీరం మొత్తం బలహీనంగా అనిపించడం, తీవ్ర తలనొప్పి, గొంతునొప్పి, కండరాల నొప్పులు, రోజురోజుకి నొప్పులు తీవ్రమవుతుండటం, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, కళ్ల ఎర్రబారడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు ఎబోలా వైరస్ బారినపడిన వారిలో కనిపిస్తున్నాయి.



# శ్రీశైలం దేవస్థానంలో జూన్ నెల దర్శనం మరియు ఆర్జితసేవలు టికెట్లు విడుదల

**జూన్ నెలకు సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్ర దర్శనాలు మరియు ఆర్జితసేవా టికెట్లు విడుదల రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా టికెట్లు పొందే అవకాశం దేవస్థానం వెబ్‌సైట్ మరియు దేవదాయశాఖ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్లో కూడా టికెట్లు అందుబాటు టికెట్ల లభ్యతను బట్టి ఒక గంట ముందువరకు కూడా ఆర్జితసేవా టికెట్లు పొందే ఏర్పాటు**

**శ్రీశైలం మే 24 (నంది పత్రిక)** కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావుజూన్ మాసానికి సంబంధించి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్ర, అతిశీఘ్రదర్శనం మరియు ఆర్జితసేవాటికెట్లను (24.05.2026) విడుదల చేసినట్లుగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు తెలిపారు.
ఈ టికెట్లను రాష్ట్ర ప్రభుత్వ మనమిత్ర వాట్సప్ ద్వారా పొందే అవకాశం కల్పించబడిందన్నారు. అదేవిధంగా ఈ టికెట్లను దేవదాయశాఖ వెబ్‌సైట్ ఖజ్ఞ్వఎజూశ్రీవం.ఖజూ.స్త్రశీజ.ఱఅ మరియు దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా కూడా పొందవచ్చునన్నారు. ఈ ఆన్‌లైన్ ద్వారా భక్తులు ముందస్తుగానే దేవస్థానం వసతిని కూడా రిజర్వు చేసుకొనవచ్చునన్నారు. అలాగే పరోక్షసేవాటికెట్లను కూడా మనమిత్ర వాట్సప్ మరియు ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చునన్నారు. శ్రీశైలానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా సేవలను పరోక్షంగా జరిపించుకునే వీలుగా దేవస్థానం ఈ పరోక్షసేవలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఆయా పౌరసేవలను సమర్థవంతంగా, వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వీలుగా వచ్చిన ఈ వాట్సాప్ గవర్నెన్స్ విధానంలో పౌరులు పలు శాఖలకు సంబంధించిన ఆయా సేవలను పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆయా సేవలను సులభతరంగా అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర వాట్సాప్ నెంబరును 9552300009 అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్‌గా ఈ వాట్సాప్ విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. కాగా ఈ మనమిత్ర వాట్సాప్ ద్వారా దేవదాయశాఖ పరిధిలోని పలు ఆలయాల దర్శనం టికెట్లు, ఆర్జితసేవాటికెట్లు, ప్రసాదాల టికెట్లు మరియు విరాళాలను చెల్లించే విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ క్రమములో వాట్సాప్ ద్వారా శ్రీశైలదేవస్థానం నందలి శ్రీస్వామివారి స్పర్శదర్శనం, శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్లను పొందవచ్చునని తెలియజేశారు. అదేవిధంగా శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయఅభిషేకం, ఆర్జితసామూహిక అభిషేకం, కుంకుమార్చన, గణపతిహోమం, రుద్రహోమం, మహామృత్యుంజయహోమం, చండీహోమం, కల్యాణోత్సవం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం మొదలైన ఆయా ఆర్జితసేవలకు సంబంధించిన సేవా టికెట్లను కూడా పొందవచ్చునని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా దర్శనం మరియు



ఆర్జితసేవాటికెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.
తదుపరి వారాంతపు రోజులు, సెలవురోజులు మరియు సోమవారం, ఇతర పర్వదినాలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ రోజులలో ముందస్తు టికెట్లు దొరకని భక్తులు టికెట్ అందుబాటులో ఉండే మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో ఆయా టికెట్లను పొందవచ్చు. ఆయా సేవాటికెట్లు పొందినవారు విధిగా మనమిత్ర లేదా ఆన్‌లైన్ ద్వారా పొందిన టికెట్ కాపీని ( హార్డుకాపీ) మరియు ఆధార్ కార్డు ఒరిజినల్ లేదా జిరాక్స్ కాపీని తప్పని సరిగా తెచ్చుకోవలసివుంటుందన్నారు. ఆయా సేవాటికెట్లను స్కానింగ్ జరిపి సంబంధిత టికెట్లను ఆధార్ గుర్తింపు కార్డుతో సరిచూసిన తదుపరే భక్తులను ఆయా ఆర్జిత సేవలకు అనుమతించడం జరుగుతుందన్నారు. భక్తుల కోరిక మేరకు మరియు భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయా ఆర్జితసేవల ప్రారంభ సమయానికంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు మనమిత్ర మరియు ఆన్‌లైన్‌లో టికెట్లను పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు.
భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పలుచోట్ల మనమిత్ర వాట్సాప్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇక యథావిధిగా ప్రతీరోజు ఉదయం గం. 4.30లనుంచి సర్వదర్శనం (ఉచిత దర్శనం)ఉంటుందన్నారు.

# వైసీపీ నుండి టీడీపీ లో చేరిక

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరికలు



**బనగానపల్లె మే 24నందిపత్రిక** కొలిమిగుండ్ల మండలం మీర్జాపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం బనగానపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో టీడీపీ లో చేరారు. వీరిలో మాజీ సమితి వైస్ ప్రెసిడెంట్ పోరెడ్డి నారాయణ రెడ్డి, ఆయన కుమారుడు పోరెడ్డి శ్రీరామి రెడ్డి, మాజీ సర్పంచ్ పిసి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 వైసీపీ కుటుంబాలు టిడిపి లో చేరినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. మంత్రి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, తెలుగుదేశం పార్టీ జెండాను వేశారు. అనంతరం పార్టీలో చేరిన వారితో ప్రత్యేకంగా సమావేశమై మీర్జాపురంలో అధికంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వారికీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి - సంక్షేమ పథకాలను చూసి తెలుగుదేశం పార్టీలో చేరామని గత 20 నెలల్లో బనగానపల్లెలో మంత్రి ఆధ్వర్యంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో మాత్రమే సాధ్యమని భావించి.. ఆయనకు మద్దతుగా నిలిచేందుకు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు అన్నారు.

# విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి విద్యాపరంగా మరియు రాజకీయంగా ఎదగాలి



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ప్రకాశం జిల్లా దర్శి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షా ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు అభినందన కార్యక్రమము మరియు ప్రతిభ పురస్కార మహోత్సవ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ , మరియు తెలంగాణ క్రైం బ్రాంచ్ ఏసిపి బ్రహ్మశ్రీ కమ్మరపల్లి కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పదవతరగతిలో మరియు ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఇలాగే విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి విద్యాపరంగా మరియు రాజకీయంగా ఎదగాలని విద్యార్థుల తల్లితండ్రులు కూడా ఈ విధంగా ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతాడక వీరాచారి ,ప్రకాశం జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసఆచారి , ప్రకాశం జిల్లాప్రధాన కార్యదర్శి కె ఎస్ ఆర్.ఆంజనేయులు , మరియు బిజెపి అధ్యక్షుడు విశ్వనాథ ఆచారి, మరియు వినుకొండ నుంచి చందలూరు శివ నాగేశ్వరరావు , స్టాంప్ రైటర్ కుందుర్తి హనుమంత ఆచారి , రామడుగు శివ , మరియు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సోదరులు మరియు సోదరీమణులు జిల్లా అధ్యక్షులు వివిధ హోదాలలో ఉన్న ప్రముకులు మన సంఘీలు పాల్గొనడం జరిగినది...



# రైతులకు సబ్సిడితో విత్తనాలు ఇవ్వండి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల సమితి ఆధ్వర్యంలో రైతులకు 90% సబ్సిడీతో విత్తనాలు ఇవ్వాలి. కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగనాథం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కే నాగేంద్రయ్య, సహాయ కార్యదర్శి శ్రీనివాస్, పెద్దటేకూర్ గ్రామం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగనాథం, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులందరికీ కావలసిన అన్ని రకాల పంటలకు సంబంధించి విత్తనాలు 90% సబ్సిడీతో అందించాలని, అదేవిధంగా మార్కెట్లో ఎరువులో మందులు ఫర్టిలైజర్ షాపులలో విస్తృతంగా తనిఖీలు చేసి నాణ్యమైన ఎరువులను మందులను విక్రయించేలా చర్యలు చేపట్టాలని చాలా చోట్ల ఫెర్టిలైజర్ షాపులలో అధిక ధరలకు అమ్ముతున్నారని వాటిని నియంత్రించి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని మరియు అలాగేపెట్రోల్.డీజిలు. గ్యాస్. ధరల పెంపుదను ఉపసంహరించుకోవాలి. పెట్రోలు డీజిల్ పై మూడు రూపాయలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం వెయ్యడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె పుల్లన్న, భాష, బోయ సంకులు, బి కళావతి, కె పరమేష్, ఎస్ గఫూర్, కె రంగన్న, కోటయ్య, కలకంటయ్య, కురువ వెంకటయ్య, కె రాముడు,చిన్న వెంకటస్వామి, చిరంజీవి ,కె వెంకటస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూల్ నగరంలో ఆదివారం సంధ్యా విక్రమ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో "పవనన్న యువజన ఆత్మీయ సమావేశం" ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి భారీగా యువకులు హాజరయ్యారు ఈ సందర్భంగా సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ చేస్తున్న మంచి పనిని గ్రామాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ లో జరుగుతున్న అభివృద్ధిని సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రజలకు చేరువచేద్దామని పవన్ కళ్యాణ్ పై వస్తున్న నిరాధారమైన ఆరోపణలను సోషల్ మీడియా వేదిక ద్వారా తిప్పి కొట్టాలని ఆయన యువతకు పిలుపునిచ్చాడు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత భాగ్యస్వాములై కూటమి ధర్మాన్ని గౌరవిస్తూ కేటాయించిన ప్రతి స్థానంలో విజయకేతనం ఎగిరేయడంలో యువత కీలకపాత్ర వహించాలని ఆయన కోరారు జనసేన పార్టీ బలం పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం మనమంతా కలిసికట్టుగా శ్రామికుల పని చేద్దామని ఆయన తెలియజేశారూ ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజవర్గ నలుమూలల నుంచి యువత మరియు కోడుమూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేశారు




# ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతి నిలయాలు

## పెరుసోముల విష్ణు కంటి క్షేత్రాన్ని దర్శించుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి.




**సంజామల మే 24నందిపత్రిక** కాంగ్రెస్ మాజీ రాజ్యసభ సభ్యులు నర్రెడ్డి తులసిరెడ్డి ఆదివారం పేరుసోములలోని విష్ణు కంటి క్షేత్రం ఆశ్రమాన్ని సందర్శించి కంభగిరి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన భాగవత సప్తాహం కార్యక్రమం మోక్ష ప్రాప్తికి సోపానమని డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. పేరుసోముల శ్రీ విష్ణు కంటి క్షేత్రంలో శ్రీ బమ్మెర పోతన భాగవత భక్త సమాజం దంతలపల్లి శాఖ ఆధ్వర్యంలో భాగవత సప్తాహం కార్యక్రమం గత వారం రోజులుగా శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా జరుగుతూ ఉంది. తల్లిదండ్రులైన రాముడు,రామలక్ష్మమ్మ ఆశీస్సులతో వారి కుమారుడు రామ్మోహన్ స్వామి నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. చివరి రోజైన ఆదివారం రాజ్యసభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మన పురాణ ఇతిహాసాలైన రామాయణం,మహాభారతం, మహాభాగవతం సమాజానికి నిత్య దిక్సూచికలన్నారు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం. ఒక ఆదర్శ మానవుడు ఎలా ఉండాలో వాల్మీకి మహర్షి రామాయణం ద్వారా సమాజానికి తెలియజేశాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగవతులు చిన్న సుబ్బయ్య, రాఘవరెడ్డి,రామకంచిరెడ్డి, నరేంద్ర నాయుడు, బాలకృష్ణారెడ్డి, సుగమంచిపల్లి శివ, గంగాధర స్వామి,కృష్ణయ్య,గూటం బాలు యాదవ్,బ్రహ్మానంద రెడ్డి, మణికంఠ, అమరనాథ్ రెడ్డి,ఉత్తన్న,చిన్నకోట్ల నాగరాజు,నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ బడిలో చేర్చండి మీ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించండి

**ఉయ్యాలవాడ మే 24 నంది పత్రిక** ఉయ్యాలవాడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడి పిలుస్తుంది. కార్యక్రమంలో భాగంగా కాకర వాడ. పుచ్చకాయ పల్లి అక్కంపల్లి గ్రామాలలో పర్యటించి ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రుల తో మాట్లాడి మా పాఠశాలకు విద్యార్థులు వచ్చినచో ఏ సౌకర్యాలు ఉన్నాయో వివరించడమైనది ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య సదుపాయాలు సంక్షేమ పథకాలతో ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి ఉత్తమ వేదికలుగా నిలుస్తున్నాయని మోడల్ ప్రైమరీ ప్రధానోపాధ్యాయుడు వై వి రమణయ్యఅన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రాముఖ్యతను ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు వివరించారు ఈ కార్యక్రమంలో. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శరభారెడ్డి మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వైవి రమణయ్య, సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, వినోద్, మహానందిశ్వర్ రెడ్డి బర్డ్ సంస్థ ప్రతినిధులు ఆదినారాయణ రెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



# శ్రీశైలం దేవస్థానంలో భక్తులరద్దీ



**శ్రీశైలం మే 24 (నంది పత్రిక)** వేసవి సెలవులు మరియు ప్రభుత్వ సెలవు దినము కావడంతో (24.05.2026) అధిక సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు చేసినట్లుగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావు తెలియజేశారు. ముఖ్యంగా భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రతి రోజు ఉదయం 6.00 గం. లకు క్యూ కాంప్లెక్స్‌లోని భక్తులకు వేడి పాలు అందజేయటం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఈరోజు క్యూ కాంప్లెక్సులో అల్పాహారంగా కట్టుపొంగలి, పులిహోర, పెరుగన్నం అందజేయడం జరిగిందన్నారు. అలాగే వేడిపాలు అందజేసిన తరువాత నిరంతరం మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లు భక్తులకు అందజేయబడ్డాయన్నారు. అదేవిధంగా ఎండ తీవ్రత కారణంగా క్షేత్రంలో పలుచోట్ల చలివేంద్రాలను కూడా ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ఈ చలివేంద్రాలలో చల్లని మంచినీటితోపాటు మజ్జిగ కూడా భక్తులకు అందజేయడం జరుగుతోందన్నారు. కాగా వేకువజామున 3.00 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.30ల వరకు దర్శనాలు కొనసాగించబడ్డాయన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుండి దర్శనాలు కొనసాగుతాయన్నారు. కాగా ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఈ ఉదయం కార్యనిర్వహణాధికారివారు ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులతో నేరుగా మాట్లాడి ఏర్పాట్లపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.



# ఘనంగా ముగిసిన నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియర్ లీగ్





**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం యువ నాయకులు ఎన్ ఎండి ఫయాజ్**

**మొదటి బహుమతిగా రూ.50వేలు గెలుచుకున్న చాబోలు యునైటెడ్ టైగర్స్ టీమ్**

**రెండవ బహుమతి రూ.30వేలు గెలుచుకున్న పీఎస్ 11'o టీమ్**

**మూడవ బహుమతి రూ.20 వేలు గెలుచుకున్న శివ 11'o టీమ్**

నంద్యాల సిటీ బ్యూరో మే 24 ( నంది పత్రిక )

నంద్యాలలో ఈనెల స్థానిక పట్టణంలోని ఎస్పిజి గ్రౌండ్స్ లో 11 వ తేదీ ప్రారంభమైన పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియర్ లీగ్ నేటితో ఘనంగా ముగిసింది. ఈ ప్రీమియర్ లీగ్ లో 62 టీమ్ లు పాల్గొన్నాయి. అన్ని టీములు ఒకదానితో ఒకటి తలపడగా నేడు ఫైనల్స్కు మూడు టీములు చేరాయి. మొదటగా యునైటెడ్ టైగర్ టీం, శివ 11'o తలపడ్డాయి. ఫైనల్స్ కావడంతో మ్యాచులు హోరాహోరీగా జరిగాయి. శివ 11'o టీం 8.0 ఓవర్లలో 73 పరుగులు తీయగా, యునైటెడ్ టైగర్ టీం 7.2 ఓవర్లలో 74 పరుగులు తీసి విజయం సాధించింది. దీనితో యునైటెడ్ టైగర్ టీం విజయం సాధించగా, రెండవసారి పిఎస్ 11 'o టీం తో తలపడింది. యునైటెడ్ టైగర్ టీం 8.0 ఓవర్లలో 108 పరుగులు తీసింది. పీఎస్ 11'o టీం 8.0 ఓవర్లలో 59 పరుగులు తీసింది. దీనితో యునైటెడ్ టైగర్ టీం మొదటి స్థానంలో నిలిచి రూ.50 వేలు బహుమతి అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువనాయకులు ఎన్ ఎం డి ఫయాజ్ పాల్గొన్నారు. పాల్గొన్న టీములను అభినందించారు. గెలిచిన వారికి ట్రోఫీతో పాటు బహుమతులను అందజేశారు. పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియం లీగ్ కు సంబంధించిన మొదటి బహుమతి దాతలు పిడతల సుధాకర్ రూ. 50వేలు, రెండవ బహుమతి గుండి ప్రేమ్ కుమార్, అవుకు సంపత్ కుమార్, ఎరుకల నాగేంద్ర రూ.30 వేలు, మూడవ బహుమతిగా సింహాసనం నగేష్, స్నైనేట్టు సాయి రూ.20వేలు ప్రధానం చేశారు. గెలిచిన టీములకు ట్రోఫీతో పాటు నగదును బహుమతిగా అందించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ యువత సెలవు దినాలలో చెడు అలవాట్లకు పాటుపడకుండా, క్రీడలకు అలవాటు పడి వారి ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచుకోవాలన్నారు. పిడతల సుధాకర్ మాట్లాడుతూ సమ్మర్ ప్రీమియం లీగులో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారుడు తన తమ్ముడిగా అన్నగా భావిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తానని గెలిచిన టీములను అభినందించారు.

మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి మాట్లాడుతూ యువత క్రీడలలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చూపినందుకు ఎంతో సంతోషం కలిగిందని భవిష్యత్తులో యువత క్రీడలతో పాటు సేవా కార్యక్రమాలలో కూడా పాల్గొనాలన్నారు. ఈ సమ్మర్ ప్రీమియర్ లీగ్ను విజయవంతం చేసిన మేనేజ్మెంట్ డెన్ని, అంజి, ప్రదీప్, ఆర్గనైజర్లు విజయ్ ( లిల్లీ ),పునీత్,పవన్ ,మదర్ వారిని అభినందించారు. కార్యక్రమం అనంతరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# 'లేపాక్షి'కి సాంకేతిక హంగులు

**హస్త కళారూపాల అమ్మకాల పెంపే లక్ష్యం**

**తరంగా ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ రూపకల్పన**

**రాష్ట్ర స్థాయి నుంచే లేపాక్షి షో రూమ్ ల పర్యవేక్షణ**

**ఏ రోజుకారోజు స్టాక్, అమ్మకాల వివరాల నమోదు**

**స్టాక్ పై ఎప్పటికప్పుడు అలెర్ట్స్**

**ఇంటికే హస్త కళారూపాలు అందించేలా కళాక్షి వాట్సాప్ లింక్ రూపకల్పన**

**ఏఐ టూల్ తో లింక్ లో హస్త కళల సమాచారం**

**వాట్సాప్ లోనే హస్త కళలకు ఆర్డర్లు... డోర్ డెలివరీ**

**హస్త కళాకారులకు గౌరవ ప్రద జీవనమే లక్ష్యం : మంత్రి సవిత**

అమరావతిబ్యూరో చీఫ్ మే 24నంది పత్రిక : హస్త కళారూపాలు కేవలం వస్తువులే కాదు ఆయా ప్రాంతాల సాంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నాలు. వారసత్వ ప్రదాతలు హస్త కళాకారులు. చరిత్రకు ఆనవాలుగా నిలిచే హస్త కళలకు, హస్త కళాకారులకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోంది. హస్త కళాకారులకు గౌరవప్రదమైన జీవనం అందిస్తూనే, హస్త కళారూపాలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. ఇందుకు సాంకేతికతను సాధనంగా వినియోగిస్తోంది. లేపాక్షి షో రూమ్ ల నిర్వహణతో పాటు కళాకారుల గుర్తింపు, సృజనాత్మకతతో వారు రూపొందించే కళా రూపాలను సామాన్య ప్రజలకు సైతం సకాలంలో అందించేలా ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను రూపొందించింది. ఆయా కళారూపాల విశిష్టత, సాంస్కృతి సంప్రదాయలను తెలిపేలా ఏఐ టూల్ ను వినియోగిస్తూ మరో ప్రత్యేక యాప్ ను తీసుకొచ్చింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మారుతున్న వినియోగదారుల అభిరుచులకు ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో హస్త కళలకు ప్రాచుర్యం కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాచీన భారతీయ సాంస్కృతి, సంప్రదాయాలను హస్త కళారూపాల్లో ప్రస్తుత తరానికి హస్త కళాకారులు అందిస్తూ వస్తున్నారు. సరైన ప్రాచుర్యం, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో హస్త కళాకారుల జీవనం భారంగా గడుస్తోంది. లేపాక్షి షో రూమ్ ల నిర్వహణతో ప్రభుత్వాలు హస్త కళలకు ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. అవి పూర్తిస్థాయిలో హస్త కళాకారులకు భరోసా కల్పించలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అటు కళలను ప్రోత్సాహిస్తూనే, ఇటు హస్త కళాకారులకు మెరుగైన జీవనం అందించాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఒకవైపు నేటితరం అభిరుచులను దృష్టిలో పెట్టుకుని ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తూ, లేపాక్షి షో రూమ్ లకు నూతన హంగులు కల్పిస్తోంది. మరో వైపు హస్త కళాకారులకు నూతన ఆవిష్కరణలు చేసేలా శిక్షణ అందజేస్తోంది. అదే సమయంలో హస్త కళాకారులు రూపొందించిన కళారూపాలను వినియోగదారుల చెంతకు చేర్చేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందుకు తరంగా అనే రియల్ టైమ్ వ్యవస్థను,ఏఐ టూల్ తో కళాక్షి అనే యాప్ ను రూపొందించింది. ఈ రెండింటినీ త్వరలోనే ప్రారంభించి, హస్త కళల అమ్మకాలు పెంచేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది.

**'తరంగా'తో లేపాక్షి నిర్వహణ** ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) ఆధ్వర్యంలో 19 లేపాక్షి షో రూమ్ లున్నాయి. వాటిలో ఢిల్లీ, కోల్ కత్తా, హైదరాబాద్ మినహా మిగిలిన 16 షో రూమ్ లూ ఏపీలోనే ఉన్నాయి. ప్రస్తుతం ఆయా షో రూమ్ ల నిర్వహణలో జిల్లా స్థాయి అధికారుల నేతృత్వంలో సాగుతోంది. ఇకపై అన్ని షో రూమ్ ల నిర్వహణకు రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో జరిగేలా తరంగా పేరుతో ఏఐ ఆధారిత కమాండ్ కంట్రోల్ వ్యవస్థను రూపొందించారు. రియల్ టైమ్ లో షో రూమ్ ల నిర్వహణ, స్టాక్ వివరాలు, సిబ్బంది పనితీరు, రోజు వారీ అమ్మకాలు వంటి అంశాలను నేరుగా కమాండ్ కంట్రోల్ ద్వారా ఇకపై పర్యవేక్షించనున్నారు. ఏపీహెచ్డీసీ పరిధిలో అన్ని షో రూమ్ ల్లో హస్త కళారూపాల స్టాక్ తో పాటు వాటి అమ్మకాల తీరుతెన్నులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తుంటారు. ఏయే ప్రాంతాల్లో ఏయే కళారూపాలకు డిమాండ్ ఉందో గుర్తించి, అందుకనుగుణంగా సప్లయ్ చేస్తుంటారు. ఏ షో రూమ్ ల్లో అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి... ఎక్కడ తక్కువగా ఉన్నాయో గుర్తించి అందుకు తగట్లు చర్యలు తీసుకోడానికి తరంగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ఉపయోగపడనుంది. ముఖ్యంగా సిబ్బంది పనితీరును ఏ రోజుకారోజు తెలుసుకునే అవకాశం కలుగుతుంది.

**అలెర్ట్స్ తో సప్లయ్...** తరంగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థలో మరో ముఖ్య అంశం అలెర్ట్స్. ఒక షో రూమ్ ల్లో స్టాక్ తక్కువగా ఉన్నప్పుడు కమాండ్ కంట్రోల్ ద్వారా ఎరుపు రంగులో అలెర్ట్స్ చూపుతుంది. నిల్వలు తక్కువగా ఉన్నప్పుడు ఆరెంజ్ రంగులో అలెర్ట్స్ చూపుతుంది. ఈ అలెర్ట్స్ తో స్టాక్ పై స్థానికంగా ఉండే షో రూమ్ నిర్వాహాకులతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉండే అధికారులకు కూడా సమాచారం ఎప్పటికప్పుడు అందుతుంది. దీనివల్ల వినియోగదారులకు కళారూపాలను అందివ్వగలుగుతారు. అదే సమయంలో హస్త కళాకారులకు ఆయా కళా రూపాల తయారీకి ఆర్డర్లు అందించే అవకాశం కలుగుతుంది. కమాండ్ కంట్రోల్ ద్వారా ఏయే షో రూమ్ ల్లో స్టాక్ ఎక్కువగా ఉంది గుర్తించి, వాటిని తక్కువ స్టాక్ ఉన్న షో రూమ్ లకు అందించే అవకాశం కలుగుతుంది. దీనివల్ల హస్త కళారూపాల అమ్మకాలు కూడా పెరిగే అవకాశం ఉంటుంది.

**వాట్సాప్ లో ఏఐ టూల్ 'కళాక్షి' లింక్**ఈ కామర్స్ ద్వారా చేనేత వస్త్రాల డోర్ డెలివరీ మాదిరిగా వినియోగదారుల చెంతకే హస్త కళారూపాలు అందజేయాలన్న సదుద్దేశంతో వాట్సాప్ ద్వారా కళాక్షి పేరుతో సమాచారమందించనున్నారు. ఏఐ టూల్ తో రూపొందించిన ఈ కళాక్షి లింక్ లో హస్త కళా రూపాలు, వాటి తయారీ విధానం, సాంస్కృతి సంప్రదాయ నేపథ్యం వివరించారు. వాటితో పాటు ఆయా కళారూపాలు తయారు చేసే హస్త కళాకారుల గురించి సమాచారం అందిస్తారు. వినియోగదారుడికి కావాల్సిన కళారూపం, వాటి వివరాలను తెలపాలని కోరుతూ సెల్ ఫోన్ లో కళాక్షి వాట్సాప్ లింక్ లో తెలుగులో గాని, ఇంగ్లీష్ గాని టైప్ చేయగానే రెండు మూడు సెకన్ల వ్యవధిలో మొత్తం సమాచారం అందుతుంది. దీనివల్ల హస్త కళా రూపాల ప్రాముఖ్యతతో పాటు హస్త కళాకారుల నేపథ్యం కూడా వినియోగదారులకు తెలుసుకునే సౌలభ్యం కలుగుతుంది. అదే సమయంలో వినియోగదారులకు తమకు కావాల్సిన కళారూపాలను ఇంటి వద్దే ఉండి ఎంచుకునే సదుపాయం కలుగుతుంది. తద్వారా నేరుగా వినియోగదారుల ఇళ్లకే హస్త కళారూపాలను డోర్ డెలివరీకి అవకాశం కలుగుతుంది.

**హస్త కళాకారులకు గౌరవ ప్రద జీవనమే లక్ష్యం :**

**మంత్రి సవిత** ఏపీలో ఆయా ప్రాంతాల సాంస్కృతీ సంప్రదాయాలను తెలిపే హస్త కళలకు విస్తృత ప్రాచుర్యం కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తద్వారా హస్త కళాకారులకు ఏడాది పాటు ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుందన్నారు. ఇందుకోసం తరంగా రియల్ టైమ్ వ్యవస్థ తో పాటు కళాక్షి అనే వాట్సాప్ లింక్ ను కూడా లేపాక్షి ఎండీ విశ్వ, ఆయన బృందం రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీహెచ్డీసీ) పేరు మీద వెబ్ సైట్ ఉందన్నారు. నేరుగా వినియోగదారుల ఇళ్లకే వారు కోరిన కళారూపాలను అందించాలన్న ఉద్దేశంతో ఏఐ టూల్ కళాక్షి వాట్సాప్ లింక్ ను రూపొందించారన్నారు. మొత్తం అన్ని లేపాక్షి షో రూమ్ లను రాష్ట్ర స్థాయి నుంచే పర్యవేక్షించడానికి తరంగా ఏఐ ఆధారిత రియల్ టైమ్ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హస్త కళలకు ప్రాచుర్యం కల్పిస్తూ, హస్త కళాకారులకు గౌరవ ప్రదజీవనం అందించాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. సీఎం చంద్రబాబు ఆశయాన్ని తరంగా రియల్ టైమ్ వ్యవస్థతో పాటు కళాక్షి వాట్సాప్ లింక్ద్ ద్వారా నెరవేర్చే అవకాశం కలుగుతుందని మంత్రి సవిత తెలిపారు.



## ఈనెల 25వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ

## 1100 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు, స్థితి తెలుసుకోవచ్చు



ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈనెల 25వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయిలో యధావిధిగా పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించిందని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్ ) సేవలను ఈ నెల 25వ తేదీ సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చున్నారు. అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్: ష్ట్రిజూం://ఎవవఎశీఝఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

## స్మార్ట్ సురక్ష ఏఐ తో ఏఐ ఆధారిత డిజిటల్ సేవల్లో

తెలంగాణలో డిజిటల్ పౌర సేవలను మరింత ఆధునికంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందిస్తున్న స్మార్ట్ సురక్ష ఏఐ అప్లికేషన్ లోగోను తెలంగాణ సచివాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రోటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు లోగోను విడుదల చేశారు. 2015లో ప్రారంభమైన బీఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ సంస్థ గత 11 సంవత్సరాలుగా ఐటీ రంగంలో సేవలు అందిస్తూ అభివృద్ధి సాధిస్తోంది. ప్రస్తుతం సంస్థ అభివృద్ధి చేస్తున్న "స్మార్ట్ సురక్ష ఏఐ" అప్లికేషన్ను రాబోయే మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ సంస్థ వ్యవస్థాపకులు, సీఈఓలు భాను చందర్ గరిగెల, శారదా నేనావత్ మాట్లాడుతూ ప్రజలకు మరింత సురక్షితమైన డిజిటల్ సేవలను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా, హర్కర వేణుగోపాల్ రావు బీఎస్ఐటీ సాఫ్ట్వేర్ సర్వీసెస్ సంస్థ గత 11 సం. గా ఐటీ రంగంలో సాధిస్తున్న అభివృద్ధిని అభినందించారు. వెబ్సైట్ డెవలప్మెంట్, మొబైల్ అప్లికేషన్స్, ఈఆర్ పీ, క్లౌడ్, ఏఐ సర్వీసెస్ రంగాల్లో సంస్థ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణలో స్మార్ట్, డిజిటల్ పౌర సేవల దిశగా మరో ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

## వడ్డెర కార్పొరేషన్ నూతన చైర్మెన్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మంజుల్కర్ ఆధ్వర్యంలో గాజులరామారం లోని చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గుంజ రేణుక నారాయణ ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన చైర్మన్ రేణుక నారాయణ గారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ వారు వడ్డెర కులస్తుల అభివృద్ధికి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వడ్డెరల సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులను కార్పొరేషన్ చైర్మన్ రేణుక శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, గోగుల సరిత, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గిరిబాబు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

కళ కళ కోసం కాదు. కళ ప్రజల కోసం, ప్రజా చైతన్యం కోసం అని మొట్టమొదట నినదించింది ప్రజానాట్యమండలి. ఆనాడు దేశంలోని కళాకారులందరి సమీకరించి కళారూపాలద్వారా స్వాతంత్రోద్యమంల, విరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో నేటి తెలంగాణ పోరాటంలో పాలోని ప్రజలను చైతన్యవంతం చేసింది. తెలంగాణ ప్రజా నాట్యమండలి, తెలుగు సాంస్కృతిక రంగంలో తనదైన శైలి. ప్రజానాట్యమండలి ఒక మలుపు తీసుకొచ్చింది. కళ ప్రజల కోసం అనే తన ఆశయాన్ని వివిధ కళారూపాలకు, నిత్య జీవిత సమస్యలను, ఇతివృతాలుగా చేసి ప్రజలను చైతన్యవంతం చేసింది. ఆక్రమంలోనే మాభూమి, ముందడుగు,పరివర్తన,ం సామాజిక తెలంగాణ మొదలగు నాటకాలు జీవ కలైన జానపదాలను నూతన ఇతివృత్తాలతో జనరంజకంగా చేసి ప్రదర్శనలు ఇచ్చింది. దాని ఫలితమే నేటి వెలుగు లో ఉన్న బుర్రకథ, ఒగ్గుకథ, పల్లె సుద్దులు, వీధి నాటకాలు మొదలగు కళారూపాలు వెలికితీసింది. ప్రజానాట్యమండలి, చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని తన కళారూపాల ద్వారా నీడలా పని చేసింది. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనీ కళాలు గళాలు తమ వీపుపై లాఠీ దెబ్బలు, డప్పు చప్పుళ్లుగా చేసి ప్రజల ఉత్తేజపరచి చైతన్యవంతులుగా చేసింది. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి సమస్యపై స్పందిస్తూ అనేక రకాల కళారూపాలు రూపొందించి ప్రజా సమస్యలపై స్పందించి పాట ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచింది. వృద్ధ కళాకారులకు పెన్షన్లు, అర్హులైన కళాకారులకు ఇండ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు, కోసం అనేక అందోలన కార్యక్రమాలు నిర్వహించింది. నిత్యం ప్రజా సమస్యల కోసం పరితపిస్తున్నది ప్రజానాట్యమండలి. అందులో భాగంగా ఈ నెల 25, 26వ తేదీలలో హైదరాబాద్ లో జరిగే తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలంటూ జగద్గిరిగుట్ట లో గోడ పత్రికను ఆవిష్కరిస్తూ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా పార్టీ కార్యదర్శి ఉమా మహేష్, మండల పార్టీ సహాయ, కార్యదర్శి ఉజ్జిని హరినాథ్ రావు, రాములు, ప్రజానాట్యమండలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్,, మండల అధ్యక్ష కార్యదర్శి బాబు, భాస్కర్ చారి, సహదేవరెడ్డి, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి సర్కిల్ డిసి కి శుభాకాంక్షలు తెలిపిన హెచ్.ఎ.ల్ యూనియన్ నాయకులు

కూకట్ పల్లి మే 24 సూర్య న్యూస్ :- ఇటీవల కూకట్పల్లి సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులు ని కూకట్పల్లి సర్కిల్ డిసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల భోకే, గౌతమ బుద్ధుడి ఫోటో ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షుడు కర్కనాగరాజు. అనంతరం వారు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోనీ సమస్యలను పెండింగ్ పెట్టకుండా వెంటనే పరిష్కరిస్తారని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కుతాడి కృష్ణా, జాయింట్ సెక్రటరీ పోలేపల్లి శ్రీకాంత్, ఐసిడి కంటైనర్స్ యూనియన్ నాయకులు జగన్, పాషా పాల్గొన్నారు.



నంది పత్రిక
సోమవారం 25 - 05 -2026

# ప్రతి కథా ఏకలవ్యుడి బొటన వేలే!








'ఎస్టీ కాలనీ' అని పిలవబడే ఒక ఎరుకుల సమూహాన్ని 'ఏకలవ్య కాలనీ'గా పిలుచుకోవడం వెనుక ఆ ఊరి యువత ఆలోచన బైటి నుంచి చూస్తే సాధారణమైనదిగా కనపడవచ్చు. కానీ పలమనేరు బాలాజి 'ఏకలవ్య కాలనీ ఎరుకల జీవనగాథలు' పుస్తకం చదివినాక ఆలోచిస్తే ఆ ప్రయత్నం మామూలుది కాదు అనిపిస్తుంది. స్వతంత్ర భారత దేశంలో మూలవాసులైన గిరిజనులపై వారి వారి జీవన విధానాల ఆధారంగా రాజ్యం రాసిన నెగెటివ్ హిస్టరీని రీరైట్ చెయ్యాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తాయి ఈ పుస్తకంలోని కథలు. అడవి తీరప్రాంతాన, వ్యవసాయ ప్రధానంగా జీవనం సాగిస్తున్న ఒక ఆదిమ సమాజం దొంగలుగా చిత్రించబడటం ఒక కుట్ర. ఒక సమూహాన్నే వెలి వేయడం, నిర్లక్ష్యంగా పక్కన పెట్టడం ఒక వ్యూహం. అందులో భాగంగానే పాలకుల తీరు, ఇతర సమాజాల అణచివేత ఒక పథకం ప్రకారం జరుగు తున్నదని మనకు అర్థం చేయిస్తుంది ఈ పుస్తకం. ఈ కథల్లో ఒక కాలేజీ కుర్రాడు కొత్త ఫోను పట్టుకుని కాలేజీకి వెళ్తే "యాడ కొట్టుకొస్తివిరా ఇంత కొత్త ఫోను" అని ప్రశ్నిస్తుంది ఇతర సమాజం. అదే కథలో మరోచోట "మీకే మప్పా, మీరు దేవుడి బిడ్డలు. రిజర్వేషన్లున్నాయి" ఎత్తి పొడుస్తుంది. మరి స్వతంత్ర స్వర్ణోత్సవ సమయానికి ఈ పాత్ర తండ్రి ఎలా జీవించి వుంటాడు? ఎన్ని అవమానాల్ని ఎదుర్కొని వుండివుంటాడు? ఆ ముందు తరం ఏ మానసిక వేదనని మోస్తూ దాన్ని నేటి తరానికి వారసత్వంగా ఇచ్చి వుంటుంది? "అభివృద్ధి, మార్పు, సమానత్వం అనేవి రావడానికి ఇంకా ఎన్నేళ్ళు వెయిట్ చెయ్యాలి సార్?" అని మరో చోట ప్రశ్నిస్తుంది ఇదే కథలో మరో పాత్ర. ఈ మాటలో వెయిటింగ్ పట్ల అసహనం కనిపిస్తుంది. ఇది తరాల నిరీక్షణ. ఈ పుస్తకంలో ఒక చోట ఆ ఎస్టీ కాలనీలో ఒక దృశ్యం పాఠకుడికి ఇలా ఎదురవుతుంది: "గుడి పక్కనే ఒక మొండి గోడల ఇల్లు... తలుపు సగం ఊడిపోయి, ఎప్పుడూ మూయాల్సిన అవసరమే లేనట్టు. బయటే నులక మంచం పైన ఒక సగం మనిషి కూర్చునో లేదా పడుకునో ఉంటాడు. పగల్లో కానీ, రాత్రుల్లో కానీ అతడు నిద్రలోకి వెళ్ళి వస్తుంటాడు. మెలకువలో కూర్చుని గుడ్డ పేలికలతో తాడు పేనడమో, వెదురు దబ్బల్తో తట్టో, బుట్టో, చాటో అల్లడమో చేస్తుంటాడు. రాత్రని, పగలని అతడికి స్పృహ ఉండదు. వానా, చలి, ఎండా ఏ తేడా తెలీదు. అతడి లోకం అతడిదే." ఈ వర్ణనతో అక్కడి దృశ్యం క్రమక్రమంగా మనకు స్పష్టమవుతూ కనిపిస్తూ వుంటుంది. అక్కడి మనుషుల జీవన విధానం, అక్కడి పరిస్థితులూ ఒక్కొక్కటిగా మనకు అర్థమవుతూ వుంటాయి. ఇందులో ఆ "సగం మనిషి"ని మనకు చెప్పడానికి రచయిత అక్కడి మైన్యూట్ ఇష్యూస్‌ని కథలోకి తీసుకురావడాన్ని అభినందించకుండా వుండలేం. ఇలా చెప్పాలంటే ఆ రచయిత కచ్చితంగా ఆ కాలనీలో నివసించే వ్యక్తే అయి వుండాలి. లేదా అక్కడ జీవితాలతో ప్రత్యక్ష అనుబంధాలను కలిగి వుండాలి. లేకపోతే ఈ విధమైన నెరేషన్ వీలుకాదు. ఇందులో ఒక పాత్ర మనతో చెప్తుంది: "ఒకరి బాధలు ఒకురికి చెప్పుకోవల్లంటే ఒకరి కష్టానికి ఒకురు రావల్లంటే అంతా ఒక్కచోట వుంటే మంచిది కదా వదినా" అని. ఎవరి బతుకు బాధల్లో వాళ్ళు ఎవరికి వారై వేర్వేరై పలుచోట్లకు పోతుంటే, ఎదురైన పీడనని ఎదుర్కోవడం సాధ్యం కాదనే స్పృహ అంతర్లీనంగా ధ్వనిస్తుంది మాటల్లో. "పందుల్ని మేపినా, గాడిదల పైన ఉప్పు అమ్మినా, తట్టా బుట్టా అమ్మినా, యెర్రమన్ను, ముగ్గుపిండి అమ్మినా మనల్ని అడిగేవోడు లేదు. మన కాళ్ళపైన మనం నిలబడి మన కష్టం తింటూ ఉండామే కానీ ఉన్నప్పుడు తిని, లేనప్పుడు పస్తయినా వుండామే కానీ ఏ పొద్దూ ఎవరి సొత్తుకు అయినా పోతాందామా," అని అదే పాత్ర చెప్తూన్నపుడు మనకి ఆ మనుషుల బతుకు చిత్రాలు కనిపిస్తాయి. వృత్తులు స్పష్టమవుతాయి. కష్టాలు, కన్నీళ్ళు, బాధలు, బరువులూ అర్థమవుతాయి. "ఇప్పుడు వాళ్ళందరూ ముసలి వాళ్ళయిపోయారు, వాళ్ళను కదిలిస్తే చాలు కన్నీళ్ళు జలజలా నేల రాల్తాయి. బతుకుదారులు వేరైనా వాల్లందరివీ కంటికి కడవెడు కన్నీళ్ళు నింపుకున్న కతలే" అని రచయితే ఒక చోట అంటాడు. అతని మాటల్లో ఆ నేలరాలిన కన్నీళ్ళని రికార్డు చెయ్యాలనే తపన కనిపిస్తుంది. ఈ వ్యథలు బయటి ప్రపంచానికి తెలియచెప్పాలన్న సంకల్పం కనిపిస్తుంది. ఇదా మన భారతం అని ఎవరినో ప్రశ్నిస్తున్నట్టనిపిస్తుంది. 'ఏకలవ్య కాలనీ' సంపుటిలోని కథలన్నీ ఒక ప్రశ్నతో ముగుస్తాయి. ముగిసిన తరవాత పాఠకునిలో ఒక అలజడికి, ఆలోచనకి కారణమవుతాయి. ఈ ప్రశ్నలన్నీ పాఠకుడిలో ఒక మెలకువని కలిగిస్తాయి. అంటే కథ ముగిసిన తరువాత మథనం ప్రారంభమవుతుంది. అదే కదా సాహిత్యం అంతిమ లక్ష్యం. ఆ పని సులభంగా చేస్తాయీ కథలు. ఇదంతా ఎందుకు చెప్పాల్సొస్తున్నదంటే: ఇవన్నీ ఎరుకల కథలు. ఇంతదాకా ఎవరూ తడమనివి. తడిమినా ఇంత లోతుల్లోంచి చెప్పినవి కాదు. పలమనేరు బాలాజీ ఇప్పటికే కథకునిగా, కవిగా అందరికీ పరిచయమైనవారు. నా అంచనా తప్పు కాకపోతే ఆయన ఇంతకుముందు రాసిన పలు కథాకవిత్వాలకూ, ఈ పుస్తకానికీ స్పష్టమైన తేడా వుంది. అది అస్తిత్వ పరామర్శ. నా ఉద్దేశ్యం వాటిల్లో ఈ స్పృహ లేదని కాదు. ఇందులో బలంగా వున్నదని. ఇన్నాళ్ళూ వివక్ష, అణచివేత, పీడనలు దళితజీవితాల్లో మాత్రమే ఉన్నాయ నుకునేది సమాజం. అంటరానితనం ఒక్క దళితులకు మాత్రమే ఎదురయ్యేది అనే అవగాహన వుండేది. కానీ అంటరానితనం గిరిజన కులాల్లో కూడా ఒక ముల్లులా గుచ్చుకుంటున్నదన్న వాస్తవాన్ని చెప్పే ప్రయత్నం చేసాయి ఈ కథలు. నొప్పిని భరిస్తున్న కమ్యునిటీస్ లోంచి ప్రశ్నించడం మొదలయ్యింది అని ప్రకటిస్తున్నాయి ఈ కథలు. ఈ కథల్లో ఒక పాత్ర అంటుంది: "ఈ దేశానికి ఒక్క అంబేద్కర్ చాలదు. ఇంటికొక్క అంబేద్కర్ రావల్ల" అని. ఎనభైయ్యేళ్ళ ఆ పాత్ర అంబేద్కర్‌ని అణువణువునా జీర్ణించుకున్న ఉడుకోడు పాత్ర. "ఎరికిలోడు సేద్యం ఒక్కటే నేర్చుకుంటే సాలదు మామా, పోరాటం చెయ్యడం నేర్చుకోవల్ల, బతకాలంటే కరువుతోనే కాదు, మొండిమేఘాలతోనే కాదు, మొండి మనుషులతో, పెద్ద కులమోళ్ళతో పోరాటాలు చెయ్యడం నేర్చుకోవల్ల" అని ఉడుకోడు తోటి వారిని చైతన్యపరుస్తుంటే ఆ ఒక్క ఎస్టీ కాలనీకి చెందిన వారికే కాదు పీడితులందరికీ తత్వబోధ చేస్తున్నాడని మనకి ఇట్టే అర్థమైపోతుంది. "బతికేదానికి వయసుతో పనేముంది మామా, ఏ వయసోడికైనా బతకాలంటే నెత్తురు ఉడుగ్గానే ఉండల్ల. అసలు మనిషనేవాడు ఎప్పుడూ ఉడుకుడుగ్గానే ఉండల్ల," అని కుండబద్దలుకొట్టినట్టు చెప్తుంది ఉడుకోడు పాత్ర. సాహిత్యలోకంలో బలహీనంగా వున్న గిరిజన స్వరం బృందగానంగా మారడానికి గొంతెత్తిన చైతన్యస్వరమీ కథలు. కథల్లో, కవితల్లో ఇప్పుడిప్పుడే గొంతు విప్పుతున్న గిరిజన గళాలకి ఈ కథలు మార్గనిర్దేశం చేస్తాయి. వివిధ ఉపకులాలుగా వున్న అడవి బిడ్డలకు ఈ కథలు కొత్త పాఠాలు నేర్పుతాయి. ప్రతి ఉపకులం నుంచీ ఇలాంటి కథలు రావాలన్న సందేశాన్ని పంపుతాయి. ఎవరి పెయిన్‌కి వాళ్ళే అరవాలి, వాళ్ళే ఆ పెయిన్‌ని ప్రకటించుకోవాలి. అది ప్రజాస్వామ్య ప్రాథమిక లక్షణం. ఆ డెమొక్రటిక్ స్పేస్‌కి నిజమైన డెఫినిషన్‌ని ప్రకటిస్తాయి ఈ కథలు. ఇందులో ప్రతి కథా తెగిన ఏకలవ్యుడి బొటన వేలే.

చెప్పిన ప్రతి సంఘటనా నేల రాలిన ఏకలవ్యుడి నెత్తుటి బొట్టే. ప్రతి అక్షరమూ వేలుని తెగ్గోయడం వెనక దాగిన కుట్రల్ని బహిర్గతం చేసేదే. అందుకే ఈ కథలు చరిత్రని తిరగ రాయాల్సిన అవసరాన్ని చెప్పకనే చెప్తాయి. ఈ కథలతో బాలాజీ ముందుండి గిరిజన స్వరాన్ని ఎత్తుకున్నందుకు అతన్ని హత్తుకోవాల్సిందే.

# శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి ఉదయ్ కృష్ణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూషిక వాహన, తాండవ నృత్యకారి, నామరామాయణం, ఒకపరి కొకపరి, రామాయణశబ్దం అంశాలను ఐశ్వర్య, తన్వి, ఆధ్య, మహీరా, శ్రీనిక, జొశ్వీక దేదీప్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. బెంగళూరు నుండి విచ్చేసిన నృత్యరంజని ఫైన్ ఆర్ట్స్ అకాడమీ గురువు శాంత కృష్ణ ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శనలో "శ్రీ రామ చరితం" నృత్య రూపకం ప్రదర్శించారు. వీరికి నందకుమార్ గాత్ర సహకారం, కృష్ణ బాత్ వేణువు సహకారం, కార్తీక్ మృదంగ సహకారం, శ్రీకాంత్ రిథమ్ పాడ్ పై సహకారం అందించారు. అమూల్య, రిషిత, సహస్ర , శ్రితి, శ్రావ్య, బృంద, భవ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# ఎండల దేశంగా మారుతున్న భారత్

ఒకప్పుడు రాజస్థాన్ ఎడారుల్లో మాత్రమే కనిపించిన తీవ్రమైన ఎండలు ఇప్పుడు భారతదేశం మొత్తాన్ని కమ్మేస్తున్నాయి. ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు, నాగ్‌పూర్ నుంచి పట్నా వరకు, నగరాలు వేసవికాలంలో నిప్పుల కుండల్లా మారుతున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉన్నప్పటికీ, భారతదేశంలో పెరుగుతున్న అసాధారణ ఉష్ణోగ్రతలు కేవలం ప్రకృతి సహజ పరిణామాల ఫలితమే కాదు; అవి రాజకీయ నిర్ణయాలు, కార్పొరేట్ ఆధారిత అభివృద్ధి నమూనాలు, పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేసిన పాలనా విధానాల ప్రత్యక్ష ఫలితాలు కూడా. గత దశాబ్ద కాలంగా దేశంలో నమోదవుతున్న వేడి తరంగాలు భయంకర స్థాయికి చేరుకున్నాయి. భారత వాతావరణ విభాగం గణాంకాల ప్రకారం, 20242026 మధ్య కాలంలో ఉత్తర, మధ్య, దక్షిణ భారత రాష్ట్రాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల సెల్సియస్ దాటాయి. ప్రపంచ వాతావరణ సంస్థ నివేదికలు కూడా దక్షిణాసియా ప్రాంతం వేడెక్కుతున్న వేగం ప్రపంచ సగటు కంటే అధికమని హెచ్చరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నగరాలు నివాసయోగ్యంగా ఉండాలంటే అడవులు, నీటి వనరులు, పచ్చదనం అత్యవసరం. కానీ భారతదేశంలో జరుగుతున్నది ఇందుకు పూర్తి విరుద్ధం. 2014 తర్వాత దేశంలో "అభివృద్ధి" పేరుతో పర్యావరణ చట్టాలను బలహీనపరిచే ప్రక్రియ వేగం పెరిగింది. పర్యావరణ అనుమతుల వ్యవస్థను సరళీకరణ పేరుతో కార్పొరేట్ ప్రాజెక్టులకు అనుకూలంగా మార్చారు. క్షేత్రస్థాయి పరిశీలనలు, ప్రజాభిప్రాయ సేకరణలు, స్థానిక సమాజాల అభ్యంతరాలను క్రమంగా నామమాత్రం చేశారు. 2020లో తీసుకువచ్చిన పర్యావరణ ప్రభావ అంచనా ముసాయిదా తీవ్ర విమర్శలకు గురైంది. ముందస్తు అనుమతులు లేకుండా ప్రాజెక్టులు ప్రారంభించినా తర్వాత జరిమానాతో చట్టబద్ధం చేసుకునే అవకాశం కల్పించడం పర్యావరణ పరిరక్షణ భావనకే విరుద్ధం. అదే విధంగా అటవీ సంరక్షణ చట్ట సవరణల ద్వారా లక్షల హెక్టార్ల అటవీ భూములను మినహాయింపుల కిందకి తీసుకువచ్చారు. ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాలు, వ్యూహాత్మక ప్రాజెక్టులు, గనుల తవ్వకాల పేరుతో అడవుల నరికివేతకు వేగంగా అనుమతులు ఇచ్చారు. ఫలితంగా దేశంలో ప్రకృతి సమతౌల్యం ప్రమాదంలో పడుతోంది. పర్యావరణ కార్యకర్తలు పదేపదే హెచ్చరిస్తున్నా, పాలక వ్యవస్థ మాత్రం పారిశ్రామిక వృద్ధినే ప్రాధాన్యంగా చూపిస్తోంది. ఛత్తీస్‌గఢ్‌లోని హస్డియో అరండ్ అడవులు దీనికి స్పష్టమైన ఉదాహరణ. మధ్య భారతదేశానికి ఊపిరితిత్తులుగా పరిగణించే ఈ అడవులను బొగ్గు గనుల కోసం అప్పగించడంపై గిరిజనులు, పర్యావరణ ఉద్యమకారులు భారీ స్థాయిలో నిరసనలు వ్యక్తం చేశారు. అయినప్పటికీ గనుల ప్రాజెక్టులు ఆగలేదు. ఇదే విధంగా ముంబై మడ అడవుల విధ్వంసం నగరాన్ని వరద ముప్పుకు మరింత దగ్గర చేసింది. గ్రేట్ నికోబార్ దీవుల్లో మెగా ప్రాజెక్టుల పేరుతో అరుదైన వర్షారణ్యాలను నాశనం చేయడం ప్రపంచ పర్యావరణ వర్గాల్లో ఆందోళన కలిగించింది. అడవుల నరికివేత కేవలం చెట్లు కోల్పోవడమే కాదు; అది వర్షపాతం వ్యవస్థను దెబ్బతీస్తుంది, భూగర్భ జలాలను తగ్గిస్తుంది, కార్బన్ శోషణ సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. నగరాల్లో పెరుగుతున్న "హీట్ ఐలాండ్ ఎఫెక్ట్" కారణంగా కాంక్రీట్ భవనాలు పగటి వేడిని రాత్రివేళ కూడా విడుదల చేస్తూ ఉష్ణోగ్రతలను మరింత పెంచుతున్నాయి. ఫలితంగా పేదలు, కార్మికులు, వీధి వ్యాపారులు, వృద్ధులు అత్యధికంగా ప్రభావితమవుతున్నారు. లాన్సెట్ నివేదికల ప్రకారం భారత్‌లో ప్రతి ఏడాది వేలాది మంది వేడి సంబంధిత అనారోగ్యాలతో మరణిస్తున్నారు. కానీ దీనిపై ప్రభుత్వ స్థాయిలో సమగ్ర ప్రజా ఆరోగ్య ప్రణాళికలు కనిపించడం లేదు. ప్రభుత్వాలు తరచూ దేశంలో అడవుల విస్తీర్ణం పెరుగుతోందని అధికారిక నివేదికలు విడుదల చేస్తున్నాయి. అయితే పర్యావరణ నిపుణులు చెప్పేది వేరే. సహజ అటవీ వ్యవస్థలను నాశనం చేసి వాటి స్థానంలో వాణిజ్య తోటలు పెంచడం ద్వారా గణాంకాలను అందంగా చూపిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. యూకలిప్టస్, తాటి, రబ్బరు వంటి వాణిజ్య పంటలను అడవులుగా చూపించడం వల్ల జీవ వైవిధ్యం కాపాడబడదు. నిజమైన అడవి అనేది కేవలం చెట్ల సమూహం కాదు; అది వందలాది జీవరాశుల జీవన వ్యవస్థ. ఇక మరో ప్రమాదకర అంశం మీడియా పాత్ర. కార్పొరేట్ సంస్థల ఆధిపత్యంలో ఉన్న ప్రధాన మీడియా వాతావరణ సంక్షోభాన్ని గంభీరంగా చర్చించకుండా రాజకీయ ప్రచారాలతో ప్రజల దృష్టిని మళ్లిస్తోంది. నిరుద్యోగం, రైతు సంక్షోభం, నీటి కొరత, పెరుగుతున్న వేడి వంటి అసలు సమస్యలపై జాతీయ చర్చ జరగాల్సిన సమయంలో మత, జాతి, ఎన్నికల రాజకీయాలకే అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఫలితంగా పర్యావరణ విధ్వంసం ఒక నిశ్శబ్ద విపత్తుగా మారుతోంది. ప్రపంచంలోని అనేక దేశాలు ఇప్పుడు పునరుత్పాదక శక్తి, పట్టణ హరితీకరణ, నీటి సంరక్షణ, పర్యావరణ అనుకూల రవాణా విధానాల వైపు అడుగులు వేస్తున్నాయి. కానీ భారతదేశంలో ఇంకా బొగ్గు ఆధారిత అభివృద్ధి నమూనానే కొనసాగుతోంది. కార్పొరేట్ లాభాల కోసం ప్రకృతిని నిరంతరం త్యాగం చేస్తే, చివరికి ఆ మూల్యం చెల్లించేది సాధారణ ప్రజలే. అసాధారణ ఎండలు, నీటి సంక్షోభం, వరదలు, తుఫానులు అన్నీ అదే హెచ్చరికలు. ప్రకృతి ప్రతీకారం తీర్చుకోదు; కానీ మన తప్పులను మాత్రం ఖచ్చితంగా ప్రతిబింబిస్తుంది. అడవులను నరికేస్తూ, నదులను కాలుష్యం చేస్తూ, నగరాలను కాంక్రీట్ అడవులుగా మార్చేస్తూ "అభివృద్ధి" సాధ్యమని భావించడం ప్రమాదకర భ్రమ. భారతదేశ భవిష్యత్తు కేవలం ఆర్థిక వృద్ధిపై కాదు; పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడే రాజకీయ సంకల్పంపై ఆధారపడి ఉంది. లేకపోతే రాబోయే తరాలు ఈ దేశాన్ని "ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్యం"గా కాకుండా, "అత్యంత వేడి భూమిగా" గుర్తుంచుకునే ప్రమాదం ఉంది.

# కర్ణుడివిషాదాంతం: తరతరాలపద్యకవిత్వం

నిత్యజీవితంలో ఓటమికీ, పతనానికీ, విషాదాంతానికీ కారణాలు చెప్పాల్సివస్తే... కర్ణుడితో పోలిక తేవడం మన తెలుగువారి అలవాటు. సంభాషణల్లో, ప్రసంగాల్లో, రాతల్లో, సాహితీ చర్చల్లో ఇది తరచూ జరిగేదే. విషయాన్ని బలంగా, మనసుకు హత్తుకునేలా చేయగల ప్రతీక ఇది. 'కర్ణుడి చావుకు వేయి కారణాలన్నట్టు..' అంటూ చెప్పేవాళ్లున్నారు. ఆ కారణాలు వంద అనీ, (సవా)లక్ష అనీ కొందరంటుంటారు. ఇంకొంతమందైతే 'కోటి కారణాల'ని చెప్తుంటారు. ఆ లెక్క ఏమిటో తేల్చకుండా 'కర్ణుడి చావుకు కారణాలెన్నో అన్నట్టు' అంటూ గడుసుగా పోల్చేవాళ్లూ కనిపిస్తారు. ఇక్కడ వారు చెప్పే సంఖ్యకు ప్రాధాన్యం లేదనీ, 'లెక్కలేనన్ని కారణాలు' అనేది వారి భావమనీ తెలుస్తూనే ఉంటుంది. ఇంతకీ కర్ణ కథ ఉన్న 'మహాభారతం' కర్ణ వధకు కారకులు ఎందరని చెప్తోంది? దీంతోపాటు జనశ్రుతిలో ఉన్న, బహుళ ప్రాచుర్యం పొందిన చాటువు విశేషాలేమిటి? 'కర్ణుడు లేని భారతం శొంఠి లేని కషాయం', 'కర్ణునితో భారతం సరి.. కార్తీక మాసంతో వానలు సరి'... ఇలాంటి సామెతలూ, నానుడులూ ఈ ఇతిహాసంలో కర్ణుడి పాత్ర ప్రాముఖ్యం ఎంతటిదో చెప్తున్నాయి. జననం, మరణం.. ఈ రెండూ మాత్రమే కాకుండా జీవిత పర్యంతం కర్ణుడి ప్రస్థానం విషాదభరితం. చేసిన దానం, ఇచ్చిన వరం, నిందలూ, శాపాలూ, అవమానాలూ... ఇవన్నీ అతడి పతనానికి దారులు పరిచాయి.

వేల ఏళ్ల క్రితం వేద వ్యాసుడు సంస్కృతంలో రాసిన మహాభారతం శాంతిపర్వం ఐదో అధ్యాయంలో

బ్రాహ్మణస్యాపి శాపేన రామస్య చ మహాత్మనః
కుంత్యాశ్చ వరదానేన మాయయా చ శతక్రతోః
భీష్మావమానాత్సంఖ్యాయాం రథానామర్ధకీర్తనాత్
శల్యాత్తేజో వధాచ్చాపి వాసుదేవనయేనచ

అంటూ నారదుడు చెప్పిన విషయం శ్లోక రూపంలో ఉంది. దీని ప్రకారం కర్ణుని మరణానికి ఏడు హేతువులు. బ్రాహ్మణ శాపం, పరశురాముని శాపం, కుంతీదేవి పొందిన వరం, ఇంద్రుడి మాయ, భీష్ముడి అవమానం, శల్యుడి హేళన, కృష్ణుడి వ్యూహం. ఇంతకీ చంపినవాడు ఫల్గుణుడు కదా? అతడి ఊసేదీ? అందరికీ తెలిసిన సత్యమే కాబట్టి వేదవ్యాసుడు నారదుడితో అర్జునుడి పేరును ప్రత్యేకంగా చెప్పించి వుండకపోవచ్చు. ఇదే శ్లోకాన్ని 13వ శతాబ్దిలో 'శ్రీమదాంధ్ర మహాభారతం'లో తిక్కన ఇలా అనువదించాడు (శాంతిపర్వ ప్రథమాశ్వాసంలోని 35వ చంపకమాల పద్యం): 'వినుము నరేంద్ర! విప్రుడలివెన్, జమదగ్నిసుతుండు శాపమి చ్చె, నమరభర్త వంచనము చేసె, వరంబని కోరి కుంతి మాన్పెనలుక, భీష్ముడర్ధరథు జేసి యడంచె గలంచె మద్రరా జనుచితమాడి, శౌరి విధియయ్యె, నరుండటు జంపె గర్ణునిన్' ('ధర్మరాజా! నేను చెప్పేది విను. బ్రాహ్మణుడు కోపగించి యుద్ధంలో రథచక్రం భూమిలోకి కుంగిపోతుందని శపించాడు. తర్వాత పరశురాముడు తాను నేర్పిన దివ్యాస్త్రాలు అవసరమైనపుడు పనిచేయబోవని శాపం పెట్టాడు. ఇంద్రుడు మోసం చేసి సహజ కవచ కుండలాలను గ్రహించాడు. కుంతి వరమనే నెపంతో కోరి అతడి కోపాన్ని మాన్పింది. భీష్ముడు కర్ణుడిని అర్ధరథుడిగా చేసి అగౌరవపరిచాడు. శల్యుడు అనుచిత వాక్కులతో హృదయాన్ని కలతపెట్టాడు. కృష్ణుడు అతడికి దాటరాని విధిగా నిలిచాడు. ఇన్ని జరగ్గా అర్జునుడు కర్ణుడిని రణరంగంలో వధించగలిగాడు.) తెలుగు భారతంలో 'నరుండటు జంపె గర్ణునిన్' అంటూ తిక్కన అర్జునుడినీ చేర్చి లోటు తీర్చాడు! ఇలా తెలుగు భారతం ప్రకారం.. ఎనిమిది మంది కారకులు. ఈ జాబితాలో ఉన్న బ్రాహ్మణుడినీ, భీష్ముడినీ, శల్యుడినీ తీసివేస్తే ఐదుగురు. వారికి ధర (భూదేవి)ను కలిపి ఆ ఆరుగురే కర్ణుడి చావుకు కారకులంటూ... అర్జునునికి కృష్ణుడే చెప్పినట్టు ప్రచారంలోకి వచ్చిందో కంద పద్యం.

'నరవర! నీచే నాచే
వరమడిగిన కుంతి చేత వాసవు చేతన్
ధరచే భార్గవు చేతన్
అరయంగా కర్ణుడీల్గె నార్గుర చేతన్'


ఈ చాటుపద్య సృష్టికర్త ఎవరో ఎవరికీ తెలియదు. కవిత్వ సంపద లేకపోవచ్చు కానీ.. సూటిగా తేటగా చెప్పిన పద్యమిది అని పండితుల ఉద్దేశం. ఈ చాటువుకు మూలం ఏమై వుంటుంది? భారతానికి అనుబంధంగా 'భారత సార సంగ్రహం'గా పేరుకెక్కిన చిన్న పుస్తకం 'భారత సావిత్రి'. 17వ శతాబ్దికి చెందిన నీలకంఠ చతుర్ధర మహాభారత వ్యాఖ్యానాన్ని పరిష్కరించి మహారాష్ట్ర పండితుడు రామచంద్రశాస్త్రి కింజ్ వాడేకర్ 1936లో దీన్ని ప్రచురించారు. దీనిలో ప్రక్షిప్తాలు (కవి రాసిన గ్రంథంలో తర్వాతి కాలం కవులు చేర్చిన భాగాలు) ఉన్నాయనే వాదన ఉంది. దానిలోదే ఈ శ్లోకం

'త్వ(యా) మయా చ కుంత్యాచ ధరణ్యా వాసవేన చ
జామదగ్న్యేన రామేణ షడ్భిః కర్ణో నిపాతితః'

దీన్ని దాదాపు యథాతథంగా తెలుగు చాటువుగా మలిచారని ఊహించవచ్చు. అయితే, 1936కి ముందే తెలుగు చాటువు ప్రాచుర్యంలో ఉంది. అంటే అంతకు పూర్వం ఉన్న ఏదో ఒక ప్రచురణలోని ఇదే శ్లోకం ఆధారంతో చాటువు పుట్టి వుంటుంది. ('కర్ణ, శాంతి పర్వాల' తిక్కన భారత ఆంధ్రీకరణ 13వ శతాబ్దిలోనే పూర్తయింది.) 'ధరణి శాపం' భారతంలో ఎక్కడా లేదు. ఒకప్పుడు గురువాజ్ఞతో కర్ణుడు నేతిని పాత్రలో తెస్తుండగా అది జారి భూమ్మీద పడి ఒలికిపోయింది. మళ్లీ నేతిని తేవడానికి వెళ్తే సమయం మించిపోయి గురువు కోపగిస్తాడనే భయంతో అక్కడినేలను బలంగా పిండి, నేతిని పాత్రలోకి నింపుకుంటాడు. తనను నిర్దయగా బాధపెట్టాడని కోపించిన భూదేవి యుద్ధసమయంలో అతడి రథచక్రం తనలో కుంగిపోతుందంటూ కర్ణుడికి శాపమిస్తుంది. లోకంలో ప్రసిద్ధంగా ఉన్న ఈ కథ ప్రస్తావనే చాటువులోనూ, శ్లోకంలోనూ చేరింది. ఈ చాటువుకు పాఠ భేదాలు కూడా కనిపిస్తాయి.

'నరు చేతను నా చేతను
వరమడిగిన కుంతిచేత వాసవుచేతన్
ధర చేత శల్యుచేతను అరయంగా గర్ణుడీల్గె నార్వుర చేతన్'

ఇలా... పరశురాముడి స్థానంలో శల్యుడిని జోడించడం కొన్నిచోట్ల కనిపిస్తుంది. "నీ చేతను నా చేతను" అంటూ తొలి పాదం.. ఛందోబద్ధం కానప్పటికీ లోకుల నోట నానటం ఓ విశేషం. వేటూరి ప్రభాకరశాస్త్రి సేకరించి సంకలనం చేసిన 'చాటుపద్య మణిమంజరి' రెండు భాగాల్లోనూ (1913, 1922), దీపాల పిచ్చయ్యశాస్త్రి రూపొందించిన 'చాటు పద్య రత్నాకరము' (1917)లోనూ ఈ చాటువు చోటుచేసుకోలేదు. కానీ ఆ కాలానికే ఈ చాటు పద్యం ప్రాచుర్యంలో ఉంది. ఈ చాటువును మూడు తెలుగు పుస్తకాల్లో ప్రముఖంగా ప్రస్తావించారు: 1917లో రాసి 1928లో వజల చినసీతారామశాస్త్రి వచన రచన 'కర్ణ చరిత్ర', 1929లో సోమరాజు రామానుజరావు రచించిన నాటకం 'దానవీర కర్ణ', 1935లో మ. శ్రీరామమూర్తి ఇదే పేరుతో రాసిన మరో నాటకం. 192728లో గుర్రం జాషువ రచించిన 'భారత వీరుడు' పద్యాలు 'భారతి'లో వెలువడ్డాయి. అంటే దాదాపు వందేళ్ల క్రితం! అందులో కర్ణుడిని శ్లాఘిస్తూ అన్యాయంగా వధించారని బాధపడుతూ అతడిని ఓదారుస్తూ రాశారు కవి. 'నా యరదంబు క్రుంగిన దనంత, కిరీటి, క్షణంబు తాళుడో



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com